
ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -244 | పేజీలు - 12 | వెల - 03/- | ఆదివారం14 డిసెంబర్ 2025



# మెరిసిన మెస్సీ..!

## హైదరాబాద్‌లో సాకర్ స్టార్ సందడి

**అభిమానుల ఘనస్వాగతం**

**ఉప్పల్‌లో ఉత్సాహభరితంగా ఎగ్జిబిషన్ మ్యాచ్**

**టూర్‌లో రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ జోష్**





హైదరాబాద్ **డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
ప్రపంచ ఫుట్‌బాల్ సూపర్‌స్టార్, అర్జెంటీనా కెప్టెన్ లియోనల్ మెస్సీ రాకతో హైదరాబాద్ ఊగిపోయింది. ఇన్నేండ్లు టెలివిజన్ తెరపై అభిమాన ఆటగాడి ఫుట్‌బాల్ నైపుణ్యం చూసి మురిసిన హైదరాబాదీలు శనివారం ఉప్పల్ స్టేడియంలో సాకర్ స్టార్ గోల్ మేనియాలో పడిపోయారు. మెస్సి రాకతోఉప్పల్ స్టేడియం భావోద్వేగ ంతో ఉప్పొంగి పోయింది. అర్జెంటీనా యోధుడికి అపూర్వ స్వాగతం పలికింది. క్రికెటర్ల సిక్సర్లు, ఫోర్లతో హొరెత్తే ఉప్పల్ స్టేడియం శనివారం అందుకు భిన్నంగా గోల్స్, పాస్‌లు, డ్రిబ్లింగ్ స్కిల్స్‌తో ఆద్యంతం కన్నులపండుగగా సాగింది. కోల్‌కతా సాల్ట్ లేక్ స్టేడి యం ఘటనతో అప్రమత్తమైన హైదరాబాద్ పోలీసులు, నిర్వాహకులు ఉప్పల్ స్టేడియం ఈవెంట్‌ను విజయవ ంతంగా నిర్వహించారు. గోట్ టూర్ హైదరాబాద్‌లో లియోనల్ మెస్సీతో పాటు ఇంటర్ మియామి సహచర ఆటగాళ్లు లూయిస్ స్వారేజ్, డిపాల్‌లు పాల్గొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ ఫుట్‌బాల్ దిగ్గజాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిగతా 2లో.



# నేడు రెండో విడత పంచాయితీ పోరు

**3,911 సర్పంచులు, 29,903 వార్డు సభ్యులకు ఎన్నిక**

**దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీ**

**7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్**

**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**



హైదరాబాద్, **డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలించుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు

మిగతా 2లో.

# భూములివ్వకుంటే సేకరణే!

## అమరావతి రైతులకు కేంద్ర మంత్రి పెమ్మసాని స్పష్టత..

**అమరావతి రైతుల సమస్యలపై త్రిసభ్య కమిటీ కీలక సమావేశం**

**ల్యాండ్ పూలింగ్‌కు భూములివ్వని రైతులతో మరోసారి చర్చలు**

**సమీకరణ కుదరకపోతే వచ్చే నెలలో భూసేకరణ నోటిఫికేషన్**

**ప్లాట్ల విషయంలో ప్రతినెలా వాస్తు మార్పులు సాధ్యం కాదన్న కేంద్రమంత్రి**



అమరావతి **డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
రాజధాని అమరావతి రైతులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయి. ఈ అంశంపై ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమావేశం అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక విషయాలు వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్‌కు ఇప్పటికీ భూములు ఇవ్వని రైతులతో మరోసారి చర్చలు జరుపుతామని,

మిగతా 2లో.

# నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

**ఎపిపై కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు**



హైదరాబాద్, **డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
ఎపి చేపట్టనున్న నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దని తెలంగాణ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు లేఖను రాసింది. కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యాం కోసం కర్ణాటక చేపడుతున్న భూ సేకరణకు

మిగతా 2లో.

# తిరువనంతపురంలో కాషాయ జెండా

**కార్పోరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం**

**101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ**

**కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని**

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతామని ప్రకటన**

**పనిచేసిన కార్యకర్తలను అభినందించిన మోడీ**



2లో.

# చెప్పాడంటే చేస్తాడంతే



## అంధ క్రికెటర్ల వేదనకు చలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**24 గంటల్లో ప్రపంచకప్ విజేతల కుటుంబాలకు గృహోపకరణాలు**

**-జట్టు కెప్టెన్ దీపిక, సభ్యురాలు పాంగి కరుణ కుమారి కుటుంబాలకు టీవీ, ఫ్యాన్, ఇతర గృహోపకరణాలు, నిత్యావసరాలు, నూతన వస్త్రాలు, దుప్పట్లు పంపించిన ఉప ముఖ్యమంత్రి**

**-అంధ క్రికెటర్ల ఇళ్లలో వస్తు కాంతులు**

**-తంబలహట్టి తండా, వంట్ల మామిడి గ్రామాలకు వెళ్ళి అందించిన జనసేన నాయకులు, యంత్రాంగం**

**నూతన గృహాల నిర్మాణంపై పర్యవేక్షించాలని పేషీకి దిశానిర్దేశం**

**ఇప్పటికే కెప్టెన్ దీపిక స్వగ్రామానికి రూ.6.2 కోట్లతో రెండు రోడ్లు మంజూరు**

2లో.



# నూతన కానిస్టేబుళ్లకు ఈ నెల 16న నియామక పత్రాలు..

## హాజరుకానున్న సీఎం చంద్రబాబు

**మంగళగిరిలో కార్యక్రమం... పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

**ఏర్పాట్లను పరిశీలించిన హొంమంత్రి వంగలపూడి అనిత**

**అభ్యర్థులు, వారి కుటుంబసభ్యులు హాజరయ్యేలా ఏర్పాట్లు**



2లో.

# మెరిసిన మెస్సీ..!

(మొదటి పేజీ తరువాయి)

**మెస్సీపై రేవంత్ గెలుపు**

ఉప్పల్ స్టేడియంలో జరిగిన గోట్ కప్ పోటీలో లియోనల్ మెస్సి జట్టుపై సీఎం రేవంత్‌రెడ్డి జట్టు ఘన విజయం సాధించింది. మెస్సీ రాకముందే సింగరేణి ఆర్‌ఆర్, అపర్ణ ఆల్‌స్టార్స్ జట్ల మధ్య ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆరంభమైంది. ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో సింగరేణి ఆర్‌ఆర్ జట్టు 3-1తో విజయం సాధించింది. ఆ తర్వాత మైదానంలోకి వచ్చిన మెస్సీ.. ఇరుజట్ల ఆటగాళ్లతో కరచాలనం చేసి, సీఎం రేవంత్‌తో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఎగ్జిబిషన్ మ్యాచ్ అనంతరం ఏర్పాటు చేసిన పెనాల్టీ షౌటౌట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అలరించాడు. గోల్‌కీపర్ ఎడమ వైపునకు కిక్ చేయాలని సూచించినా%ౌ% రేవంత్‌రెడ్డి కుడి కాలు కిక్‌తో కుడి వైపు కార్నర్‌కు బంతిని పంపించి గోల్ కొట్టాడు. రేవంత్ టెక్నిక్‌తో మెస్సీతో పాటు స్వారేజ్, డిపాల్‌ను ఆకట్టుకున్నారు. ఫుట్‌బాల్ లో ప్రతిభావంతులైన యువ క్రీడాకారులతో ఉప్పల్ స్టేడియంలో నాలుగు కోచింగ్ క్లీనిక్‌లు ఏర్పాటు చేశారు.

మెస్సీ, రేవంత్‌రెడ్డి స్టేడియంలో పరేడ్ చేస్తూ.. మధ్యలో చిన్నా రులతో కోచింగ్ క్లీనిక్‌ల్లో సాకర్ స్కిల్స్ ప్రదర్శించారు. చిన్నారులతో కలిసి పాస్‌లు, డ్రిబ్లింగ్‌తో సందడి చేశారు. ఆఖర్లో మెస్సీ, రేవంత్, స్వారేజ్, డిపాల్‌లు సైతం ట్రయాం గిల్ పొజిషన్‌లో పాస్‌లు ఆడుతూ అభిమానులను అలరించారు. ఉప్పల్ స్టేడియంలో గోట్ టూర్ ముగింపు సందర్భంగా లోకసభలో ప్రతిపక్షనాయకుడు రాహుల్ మైదానం లోకి వచ్చారు. మెస్సీ, రేవంత్‌తో కలిసి వేదికను పంచుకున్న రాహుల్‌గాంధీ.. సాకర్ స్టార్ తో సరదాగా సంభాషిస్తూ కనిపించారు. అనంతరం సింగరేణి ఆర్‌ఆర్ జట్టుకు గోట్‌కప్‌ను మెస్సీ ప్రదానం చేయగా, రన్నరప్ ట్రోఫీకి అపర్ణ ఆల్‌స్టార్స్‌కు సీఎం బహూకరించారు.

**తెలంగాణ రైజింగ్‌లో భాగం కండి : సీఎం**

గోట్ టూర్ ముగింపు వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి సింగిల్ లైన్ సందేశం ఇచ్చారు. 'తెలంగాణ ఈజ్ రైజింగ్. కమ్ జాయిన్ ది రైజ్' అంటూ మెస్సీకి చెప్పారు. లాంగ్వేజ్ ట్రాన్స్‌లేటర్ సహాయంతో మాట్లాడిన లియోనల్ మెస్సీ.. 'హైదరాబాద్‌కు రావటం ఎంతో సంతోషంగా ఉంది. ఇక్కడ అభిమానుల ప్రేమ, ఆదరణకు ధన్యవాదాలు' అని అన్నాడు. అర్జెంటీనా మెమెంటో జెర్సీని నిర్వాహకులకు మెస్సీ బహూకరించారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్లు మెస్సీతో పాటు స్వారేజ్, డిపాల్‌కు జ్ఞాపికలు అందజేశారు. రాత్రి 8.57 గంటలకు ఉప్పల్ స్టేడియం నుంచి మెస్సీ బృందం బయటకు వచ్చింది. ఆ తర్వాత నేరుగా తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకున్నారు. ఈరోజు రాత్రి ఇక్కడే బస చేయనున్న మెస్సీ.. రేపు ఉదయం ముంబయికి బయల్దేరి వెళ్తారు. అక్కడ క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియాలో, వాంఖడె స్టేడియాల్లో జరుగనున్న గోట్ టూర్‌లో పాల్గొంటారు. అంతకుముందు బాలీవుడ్, టాలీవుడ్ సెలబ్రిటీలు ఉప్పల్ స్టేడియంకు క్యూ కట్టారు. రాహుల్‌గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె కూడా మెస్సీ ఫుట్‌బాల్ క్రీడను వీక్షించారు.

పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లుచేశారు. కోల్‌కత్తా ఘటనతో తాము మరింత అప్రమత్తం అయ్యామని సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ చెప్పారు. ఎక్కడికక్కడ డ్రోన్ కెమెరాల ద్వారా ట్రాఫిక్‌ను, జనసమ్మర్థాన్ని నియంత్రిస్తూ పోలీసులు చర్యలు తీసుకున్నారు. మ్యాచ్ ముగిశాక సీఎం రేవంత్‌రెడ్డి తన మనవడిని గ్రౌండ్‌లోకి తెచ్చి, మెస్సీకి పరిచయం చేశారు. సరదాగా మనవడితో ఫుట్‌బాల్ ఆడారు. కోల్‌కతా నుంచి శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో దిగిన మెస్సీ నేరుగా ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. అక్కడ వందమందితో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మెస్సీని కలిసేందుకు కేవలం 250 మందికి మాత్రమే అనుమతినిచ్చారు. మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం అనంతరం ఫొటోసెషన్ సందర్భంగా మెస్సిని మీట్ అయ్యే వారికి క్యూఆర్ కోడ్‌లను కేటాయించారు. మ్యాచ్ సందర్భంగా ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన లేజర్ షో ఆకట్టుకుంది. రాహుల్ సిప్లిగంజ్, మంగ్లీ మ్యూజికల్ ఈవెంట్ అభిమానులను అలరించింది. టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ తన కొడుకు అయాన్, కుమార్తె అర్హతో స్టేడియంలో సందడి చేశారు. వెయిట్ లిఫ్టర్ ప్రగతి తదితరులు మెస్సిని చూసేందుకు పోటీపడ్డారు.

**మెస్సీకి బ్రహ్మరథం**

కోల్‌కతా నుంచి మధ్యాహ్నం హైదరాబాద్‌కు చేరుకున్న లియోనల్ మెస్సీకి ఇక్కడ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. సీఎం రేవంత్‌రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, ఈవెంట్ నిర్వాహకులు మెస్సీకి వెల్‌కమ్ చెప్పారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి మెస్సీ సహా లూయిస్ స్వారేజ్, డిపాల్‌లు ఫలక్‌నుమాలోని తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకున్నారు. మెస్సీ రాకతో ఎయిర్‌పోర్ట్ నుంచి తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్ వరకు సాకర్ స్టార్‌కు అభిమానులు బ్రహ్మరథం పట్టారు. సాయంత్రం విశ్రాంతి తీసుకున్న మెస్సీ.. రాత్రి 8.04 గంటలకు ఉప్పల్ స్టేడియంలో అడుగుపెట్టాడు.

# తిరువనంతపురంలో కాషాయ జెండా

తిరువనంతపురం,డిసెంబర్13(ఆర్‌ఎన్‌ఎ):



తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల కృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలాసార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.

# చెప్పాడంటే చేస్తాడంతే



అమరావతి **డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**

ఎవరు సమస్య చెప్పుకున్నా మనసు పెట్టి విని, స్పందించి తక్షణ పరిష్కారం చూపించే దిశగా అడుగులు వేసే నాయకుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ . అది ప్రభుత్వపరంగా చూపే పరిష్కారం అయినా, వ్యక్తిగతంగా ఇచ్చే భరోసా అయినా గంటల వ్యవధిలో పూర్తి చేయాలనుకుంటారు. కష్టం వింటే కరిగిపోతారు. అంధుల క్రికెట్ లో ప్రపంచ విజేతలుగా నిలిచిన మహిళా జట్టు సభ్యులను కలసిన సందర్భంలో వారి కుటుంబాల దైన్య స్థితి విని చలించిపోయారు. మ్యాచ్ ఫీజుతో కుటుంబ సభ్యుల ఆకలి తీరుస్తున్నామన్న జట్టు కెప్టెన్ దీపిక మాటలకు చలించిపోయారు. శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన దీపిక, అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన పాంగి కరుణ కుమారి కుటుంబాల పరిస్థితిని తెలుసుకున్నారు. ఆ కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని పవన్ కల్యాణ్ నిర్ణయం తీసుకున్నారు.

సత్యసాయి జిల్లా తంబలహట్టి తండాలో దీపిక కుటుంబానికి, అల్లూరి సీతారామరాజు జిల్లా వంట్లమామిడిలో కరుణ కుమారి కుటుంబానికీ టీవీ, టేబుల్ ఫ్యాను, మిక్సర్ గ్రైండర్, కుర్చీలు, చాపలు, స్టీల్ ప్లేటులు, ప్రెషర్ కుక్కర్లు, ఇస్త్రీ పెట్టె, ఎల్.ఇ.డి. బల్బులు, పాత్రలు, దుప్పట్లు, దిండులు, కుటుంబం మొత్తానికి నూతన వస్త్రాలు, నిత్యావసర సరకులు లాంటివి అందించారు. కెప్టెన్ దీపిక కుటుంబానికి అనంతపురం, హిందూపురం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ టి.సి. వరుణ్, పొదిలి బాబూరావు, కుమ్మరి నాగేంద్ర,



ఆకుల ఉమేశ్, అంకె ఈశ్వరయ్య, డి.మణిప్రియ, శ్రీమతి శ్రీదేవి, ఆనంద్ తదితర జనసేన నేతలు తంబలహట్టి తండాకు వెళ్లి పవన్ కళ్యాణ్ పంపిన వస్తు సామాగ్రిని అందజేశారు. పాడేరు ఘాట్ రోడ్డులోని వంట్లమామిడి గిరిజన గ్రామంలో నివసిస్తున్న కరుణకుమారి కుటుంబానికి రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మక అకాడమీ ఛైర్మన్ వంపూరు గంగులయ్య, విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వన్నెంరెడ్డి సతీష్ కుమార్, జనసేన నేతలు పి.శివ ప్రసాద్, కె.రామారావు, ఎన్ మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు.

### మధ్యాహ్నం మాటిచ్చారు.. సాయంత్రానికి రోడ్లు మంజూరు చేశారు..

శుక్రవారం మధ్యాహ్నం జట్టు పవన్ కల్యాణ్ గారిని కలిసిన సందర్భంలో దీపిక మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం పరిధిలోని తమ ఊరికి వెళ్లే రెండు రహదారులు ప్రయాణానికి యోగ్యంగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం ఆమె మాటలు విన్న పవన్ కళ్యాణ్ ఆ రెండు రహదారులు మంజూరు చేయాలని సత్యసాయి జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలతో కదిలిన అధికారులు హేమవతి పంచాయతీ పరిధిలో ఉన్న తంబలహట్టి తండా రోడ్లను పరిశీలించారు. హేమవతికి వెళ్లే రహదారికి రూ. 3.2 కోట్లు, గున్నేహళ్లికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి రూ. 3 కోట్లు అవసరం అని అంచనాలు రూపొందించారు. ఈ రెండింటికీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లా కలెక్టర్ పాలనాపరమైన అనుమతులు ఇచ్చారు.

### 24 గంటల్లో నూతన గృహోపకరణాలు, నిత్యావసరాలు ఏర్పాటు

దీపిక, కరుణ కుమారి వేదనకు చలించిపోయి వారి కుటుంబాలకు గృహోపకరణాలు, నిత్యావసరాలను తక్షణమే సమకూర్చాలని తన సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు వాటిని కొనుగోలు చేసి ఆయా కుటుంబాలకు పంపించారు. ఇద్దరు తెలుగు క్రికెటర్లకు క్రీడాకారుల కోటా కింద నూతన గృహాలు నిర్మించి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని పవన్ కళ్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. నూతన గృహాల నిర్మాణం పూర్తయిన తర్వాత వాటికి తగిన విధంగా డైనింగ్ టేబుల్స్, మంచాలు లాంటి మరికొన్ని గృహోపకరణాలు సమకూర్చాలని నిర్ణయించారు.

# నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అనుమతులు నిరాకరించాలని కోరారు. గోదావరి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. గతంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించగా.. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణశాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలో తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం ఏపీ సర్కారు టెండర్ నోటీసు విడుదల చేసిందని పేర్కొన్నారు. 2026-2031 సంవత్సరాలకు తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, నారాయణ్‌పేట్- కొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్, ముక్తేశ్వర్ లిఫ్ట్, మోడికుంట వాగు, చనక-కొరాట ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై-ఏఐబీపీ కింద నిధులు కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. కృష్ణా ట్రైబ్యునల్-2 విచారణ త్వరగా పూర్తి చేసి.. ఈ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు -రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క-సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించామని తెలిపారు. ఈ రెండు ప్రాజక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా.. జలశక్తి కార్యదర్శికి అందజేశారు.

# భూములివ్వకుంటే సేకరణే!

(మొదటి పేజీ తరువాయి)

ఒకవేళ వారు అంగీకరించకపోతే వచ్చే నెల మొదటి వారంలో భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన పెమ్మసాని, సుమారు 2,400 ఎకరాల భూమి ఇంకా ల్యాండ్ పూలింగ్ పరిధిలోకి రాలేదని తెలిపారు. వీధిపోటు వంటి సమస్యలున్న ప్లాట్లకు ఒకసారి మార్పులు చేసే అవకాశం కల్పిస్తామని రైతులకు సూచించారు. అయితే, "ప్రతి నెలా వాస్తు మార్పులు చేయడం సాధ్యం కాదు. సమస్యలు ఉన్నవారు ఒకేసారి వచ్చి పరిష్కరించుకోవాలి" అని ఆయన తేల్చి చెప్పారు. జరీబు భూముల సమస్య పరిష్కారానికి నెల రోజుల సమయం పడుతుందని, సాయిల్ టెస్ట్ తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

తాడికొండ బైపాస్ నిర్మాణం వల్ల నష్టపోయిన రైతులకు టీడీఆర్ బాండ్లు అందజేస్తామని పెమ్మసాని భరోసా ఇచ్చారు. హెల్త్ కార్డుల అంశంపై గ్రామసభలు నిర్వహించి నిర్ణయిస్తామని చెప్పారు. గ్రామాల్లో డీపీఆర్ ప్రకారం మౌలిక సదుపాయాల కల్పన, ఎల్‌పీఎస్ ప్రాంతాల్లో సరిహద్దు రాళ్ల ఏర్పాటు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న 18 కమ్యూనిటీ హాళ్లు, శ్మశానాల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి వివరించారు.

# నూతన కానిస్టేబుళ్లకు ఈ నెల 16న నియామక పత్రాలు..

### మంగళగిరిలో కార్యక్రమం... పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి **డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రంలో కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నిరీక్షణకు తెరపడనుంది. ఈ నెల 16వ తేదీన వారికి నియామక పత్రాలు అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు.ఈ విషయాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమం కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆమె స్వయంగా పరిశీలించారు. డీఐజీ ఏసుబాబు, గుంటూరు జిల్లా ఎస్పీ వకుళ్ జిందాల్, బెటాలియన్ కమాండెంట్ నగేష్ బాబుతో కలిసి ఆమె ఏర్పాట్లను పర్యవేక్షించి, పలు సూచనలు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన అభ్యర్థులు తమ కుటుంబసభ్యులతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు హోంమంత్రి తెలిపారు. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

# నేడు రెండో విడత పంచాయితీ పోరు

(మొదటి పేజీ తరువాయి)

తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమయ్యారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం 2 గంటల నుంచి కౌంట్ పక్రియ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొత్తం 3,834 సర్పంచ్, 27,600కు పైగా వార్డులకు జరిగిన తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అద్భుతమైన సత్తా చాటారు.

తొలి విడతలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఏకంగా 2,872 స్థానాల్లో విజయం సాధించారు. పల్లెపోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు దారుణంగా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల సందర్భంగా, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమయ్యారు. ఇక మూడో విడత ఎన్నికలకు పోలింగ్ ఈనెల 17న జరుగనుంది. వికారాబాద్ జిల్లాలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సాఫీగా జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్? జైన్ సూచించారు. ఈ నెల 14న 7 మండలాల్లో పోలింగ్ ఉందన్నారు. 13 ఉదయం డిస్టిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, సాయంత్రం పోలింగ్ మెటీరియల్ ను తీసుకొని బూత్‌లకు వెళ్లిపోయేలా ఆదేవ్యూలు ఇచ్చారు. గుర్తింపు లేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పులో ఆంతర్యమేమిటో

### దండగమారి ఖర్చు తప్ప మరోటి లేదు: ప్రియాంక



న్యూఢిల్లీ, **డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ) పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథకంగా పేరు మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాందీ తప్పుపట్టారు. తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత ప్రియాక గాంధీ శనివారం స్పందించారు. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ పేరును మార్చే పక్రియ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చవుతాయి. ఇది అనవసరమైన పక్రియ అని ఆమె కేంద్రాన్ని విమర్శించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. 'ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ పేరు మార్చడం వెనుక ఉన్న ఆలోచనలేంటో నాకర్థం కాలేదు. మొదట మహాత్మాగాంధీ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరును మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు మార్చే పక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధుల్ని ఖర్చు చేయాల్సి ఉంది. కార్యాలయాల నుండి, స్టేషనరీ వరకు.. ఇలా ప్రతిదానికీ పేరు మార్చాలి. ఇది ఖర్చుతో కూడుకున్న పక్రియ. అనవసరంగా ఇలా చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? నాకు అర్థం కాలేదు అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.2023/87888



# నేడు నగరంలో ‘క్లీన్ అండ్ గ్రీన్ సిటీ’ స్పెషల్ డ్రైవ్

## ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపుకు 27 జెసిబిలు జరిమానా చెల్లించాకే నిర్మాణ అనుమతులు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 13)**
నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆదివారం నగర పరిధిలో ప్రత్యేక శుభ్రత డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. శనివారం క్యాంపు కార్యాలయంలో పారిశుద్ధ్య విభాగ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి నగరంలోని ఖాళీ స్థలాలు, రహదారుల ఇరువైపులా విస్తరించిన పిచ్చి మొక్కలను తొలగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారని, ఒకేసారి 27 జెసిబిలను వినియోగిస్తూ శుభ్రత చర్యలు చేపడుతున్నామని చెప్పారు. విస్తరిత ప్రాంతాల్లో ఖాళీ స్థలాల సమస్య అధికంగా ఉండటంతో ఆయా డివిజన్లకు ఎక్కువ సంఖ్యలో జెసిబిలను కేటాయించినట్లు పేర్కొన్నారు. ఖాళీ స్థలాల యజమానులకు ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. నివాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలాల వల్ల పాములు, తేళ్లు, దోమలు, పందుల ఆవాసాల కారణంగా ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఖాళీ స్థలాల యజమానులు విధించే జరిమానాను చెల్లించిన తర్వాతనే వీఎల్‌టీ, భవన నిర్మాణ అనుమతులు, ఆస్తి పన్ను ప్రక్రియలు చేపడతామని కమిషనర్ స్పష్టం చేశారు. ఖాళీ స్థలాలపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే స్థానిక శానిటేషన్ కార్యదర్శి లేదా ఇన్‌స్పెక్టర్లను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.
ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# కర్నూలులో ఎస్ఐఆర్ ఓటర్ల మ్యాపింగ్ వేగవంతం

### 20 శాతం కంటే తక్కువ మ్యాపింగ్

### ఉన్న బూత్‌లలో ప్రత్యేక కార్యక్రమాలు -ఆర్వో, కమిషనర్ పి. విశ్వనాథ్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 13):**కర్నూలు నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు 2002లో నిర్వహించిన ఇంటెన్సివ్ రివిజన్ నాటి ఓటర్ల జాబితాను, ప్రస్తుత 2025 ముసాయిదా ఓటర్ల జాబితాతో సరిపోల్చే ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో శని, ఆదివారాల్లో నియోజకవర్గంలో మ్యాపింగ్ 20 శాతం కంటే తక్కువగా ఉన్న పోలింగ్ బూత్ కేంద్రాల్లో ప్రత్యేక మ్యాపింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం శ్రీ దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ హైస్కూల్ వద్ద బిఎల్వోలు చేపడుతున్న ప్రత్యేక మ్యాపింగ్ ప్రక్రియను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.
ఓటర్ల జాబితా ఖచ్చితంగా సిద్ధం కావాలంటే ప్రజల సహకారం ఎంతో కీలకమని ఆయన అన్నారు. బిఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు సహకరించి అవసరమైన సమాచారాన్ని అందించాలని కోరారు. ఈ చర్యలతో ఓటర్ల జాబితా శుద్ధి జరిగి, ఎన్నికల ప్రక్రియ మరింత పారదర్శకంగా సాగుతుందని ఆర్వో తెలిపారు.


# కిడ్నీ చికిత్సకు సీఎంఆర్ఎఫ్ కింద 2.50 లక్షల ఎల్ఓసి చెక్కు అందజేత



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 13)**
కోడుమూరు నియోజకవర్గం కోడుమూరు టౌన్‌కు చెందిన బోయ వెంకటేశ్వర్లు కిడ్నీ ఇనెక్షన్‌తో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సహాయం కోసం వారు కే డి సి బి చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి ని, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ని సంప్రదించగా, వారి సూచన మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పథకం కింద దరఖాస్తు చేయించారు. దీంతో ఈ రోజు రూ. 2,50,000/- (అక్షరాల రెండు లక్షల యాభై వేల రూపాయలు) విలువైన ఎల్ఓసి చెక్కును కే డి సి బి చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి , కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి బాధితుడికి అందజేశారు. ఈ సందరరేగా చెక్కును స్వీకరించిన బోయ వెంకటేశ్వర్లు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, అలాగే సహకరించిన డి. విష్ణువర్ధన్ రెడ్డి కి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# చిప్పగిరిలో హిందూ సమ్మేళనం





**చిప్పగిరి ,డిసెంబర్, 13,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి నందు హిందూ సమ్మేళన హిందువుల సహకారంతో హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది, శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరశ్రీ స్వామీజీ, బోలు గద్దె అనిల్ కుమార్, ఆలూరు రాఘవేంద్ర, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు,శనివారం చిప్పగిరి గ్రామానికి వచ్చిన స్వామీజీకి మండల ప్రజలు, హిందూ సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. గౌతం నంద స్వామీజీతో కలిసి పూలమాలలు వేసి హిందువులు ఏకతాటిపైకి వచ్చి స్వాగతం తెలిపారు. అనంతరం స్వామీజీ శ్రీ భోగలింగేశ్వర స్వామి దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి జరిగిన సభలో స్వామీజీ హిందూ ధర్మ పరిరక్షణ, సంస్కృతి, ఐక్యతపై ప్రాసంగికంగా మాట్లాడారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హిందువులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొని సభను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల మధ్య ఘనంగా గుత్తి,పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన వేడుకలు





**గుత్తి డిసెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరుజయరాం తనయుడు,గుత్తి,పామిడి మండలాల టీడీపీ ఇంచార్జ్ యువనాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ జన్మదినాన్ని గుత్తి లో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా గుత్తి మండల టీడీపీ నాయకులు పట్టణంలో బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ రావడంతో గాంధీ సర్కిల్ వద్ద బాణాసంచాలు పేల్చి అక్కడ నుంచి పట్టణంలోని తాడిపత్రి రోడ్ లోని స్పందన ఫంక్షన్ హాల్ వరకు అభిమానుల మధ్య డీజే మధ్య భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా అభిమానులు గాంధీ సర్కిల్ వద్ద భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం
డీజే ఏర్పాటు చేసి డ్యాన్సులు వేస్తూ ఉత్సాహంగా స్పందన ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి,అక్కడ అభిమానుల మధ్య
కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువనాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ నా పుట్టినరోజును అభిమానుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని,ఇంత అభిమానాన్ని చాటిన ప్రతి ఒక్క కార్యకర్తలకు,అభిమానులకు, నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గుంతకల్ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి గుమ్మనూరు శ్రీనివాసులు టీడీపీ పట్టణ కన్వీనర్ ఎం.కె.చౌదరి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ ఆస్పత్రి కమిటీ సభ్యులు చికెన్ శీన, రమేష్,లాయర్ సోము,పట్టణ మరియు మండల కార్యదర్శిలు మారుతీ ప్రసాద్, లక్ష్మి రంగయ్య బద్రివలీ పళ్ళ సాంబశివ యాదవ్ రైటర్ రామక ృష?,రామక ృష?,ఆర్. యస్.రాజా,ఎచ్.ఎం.రసూల్,కోనంకి క ృష?,జాఫరుల్లా,వలి,ఎస్సి సెల్ టౌన్ ప్రెసిడెంట్ ఏ.క ృష? గోపాల్, టౌను ఉపాధ్యక్షుడు కొనకొండ్ల సూరి ధర్మాపురం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి బాచుపల్లి మాజీ సర్పంచ్ వెంకట రాముడు నరసింహులు రంగస్వామి ఊటకల్ మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి శ్రీరాములు లోకేష్ శ్రీనివాసులు ఊబిచర్ల సర్పంచ్ చితంబరి ఆయికట్టు చైర్మన్





శ్రీనివాసులు పరశురాం రఘు నరేంద్ర యాదవ్ తిమ్మప్ప మాజీ కౌన్సిలర్ సుంకన్న వేణు సుధాకర్ ఎస్ఎం భాష బండగేరి రవి,వెంకట్ ,ఈరన్న గౌడ్,దాదు,సూరి,ఖదీర్,మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ యాదవ్,జిలాన్,పోతుల అరవింద్ యాదవ్,మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పశ్చిమ ప్రాంత అభివృద్ధికై ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలి






**ఎమ్మిగనూరు, డిసెంబర్, 13,(రిపబ్లిక్ న్యూస్):**
ఆదోని జిల్లా సాధనకై ఎమ్మిగనూరులో విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాల్గవ రోజు రిలే నిరాహార దీక్షల ను వివిధ సంఘాలు నాయకులు సిపిఐ కార్యదర్శి రంగన్న సిపిఎం కార్యదర్శి సత్యన్నా డిటిఎఫ్ నాయకులు చంద్రశేఖర్, రఘు గారు దీక్షలో కూర్చున్న విద్యార్థి నాయకులు శేఖర్, ఉదయ్ కాజా కృష్ణ అఫ్రిది రఘు సందీప్, అశోక్,నల్లారెడ్డి లకు పూలమాల,కండువా దీక్షలను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి మద్దతుగా ( ఐ ఎం ఏ) ఇండియన్ మెడికల్ అసోసియేషన్ , ఎమ్మిగనూరు డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఎమ్మిగనూరు మద్దతూ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శిల్ప మేడం, కార్యదర్శి డాక్టర్ కార్తీక్, రాయలసీమ దశాబ్దకాల ఉద్యమ నాయకుడు నగన్నా గారు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలోని కర్నూల్ లోని పశ్చిమ ప్రాంతమైన ఆదోని ని జిల్లాగా ప్రకటించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని , పశ్చిమ ప్రాంతమైన పత్తికొండ ఆలూరు ఆదోని మంత్రాలయం ఎమ్మిగనూరు నియోజకవర్గాల లో విద్యార్థులు మేధావులు ప్రజలు ప్రజాసంఘాల నాయకులు అనేక ఉద్యమాలు చేస్తున్న కూడా రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేస్తుందని వారు అన్నారు , మరియు ఆదోని జిల్లాగా ప్రకటిస్తే ఐదు నియోజకవర్గలకు విద్య , వైద్యం సాగు త్రాగునీరు పరిశ్రమలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదోని జిల్లాగా ఏర్పాటు చేసి పశ్చిమ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు ఇచ్చి అభివృద్ధి వైపు నడిపించాలని ఆర్డీఎస్ కుడి కాలువ, నుండి 40 వేల ఎకరాల నీరు అందుబాటులోకి వస్తుంది అని గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులు సాగునీరు తాగునీరు అందుబాటులోకి రావాలన్నా పరిశ్రమల ఏర్పాటు యువతకు ఉపాధి పరిపాలన వికేంద్రీకరణ కై అక్షరాస్యత కలగాలని ప్రజలకు విద్యా వైద్యం పరిపూర్ణంగా అందుబాటులోకి రావాలంటే ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలనివారు అన్నారు లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తున్నామని అని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మాల కొండయ్య, డాక్టర్ రేఖ, డాక్టర్ ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ మనోజ్, డాక్టర్ హేమంత్, డాక్టర్ ఫయాజుద్దీన్, డాక్టర్ శ్రీనివాస్ డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు గోరంట్ల చంద్రశేఖరు వెంకట రాముడు ఈశ్వర్ రెడ్డి శ్రీనాథ్ రెడ్డి నాగన్న చిన్న వీరేష్ రవీంద్ర,సిపిఐ రంగన్న,సీపీఐ ఎం ఎల్ సత్తన్న, బాబు రాజ్,బుడగ జంగాల దస్తగిరి,



# లోక్ అదాలత్ నందు రాజీ కేసులు(క్రిమినల్)



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 13,(రిపబ్లిక్ న్యూస్)**
ప్రామిసరీ నోట్ కేసులు, భూ తగాదా కేసులు, సారాయి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు మరియు గృహ హింస కేసులు 2149, పబ్లిక్ న్యూసెన్స్, గేమింగ్ యాక్ట్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కారం అయినవి. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి కుమారి పి. హేమ, శ్రీమతి శ్రీలత, ఏ పి పి, లోక్ అదాలత్ మెంబర్, శ్రీ పి. రషీదుల్లా, న్యాయవాద సంఘం అధ్యక్షుడు, న్యాయవాదులు, దామోదర్ రెడ్డి, మురళీ కృష్ణ, పి.ఎం.ఆర్ ప్రసాద్ రామమూర్తి, యోసేపు, రంగనాథ్, లింగమూర్తి, సల్మాన్ , రామాంజనేయులు, చంద్ర, నరసింహులు, నాగార్జున రెడ్డి, సురేంద్ర, మోహన్, వీరన్న, కానిస్టేబుల్స్, కోర్టు సిబ్బంది మరియు లోక అదాలత్ శ్రీమతి మహేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో మొత్తం 139 కేసులకు గాను రాజీ కేసులు 35, చెక్ బౌన్స్ కేసులు 4, సివిల్ దావలు 14, సరాయి కేసులు 86, అడ్మిషన్ కేసులు 1934 మరియు ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారం చేశారు.

# సేవా తత్పరుడుదివ్యాంగుడు
# లింగన్నకు ఘన సన్మానం





**ఎమ్మిగనూరు, డిసెంబర్, 13(,రిపబ్లిక్ న్యూస్)** ప్రపంచ దివ్యంగుల దినోత్సవం శుభ సందర్భంగా దివ్యాంగులు దిగ్విజయ సారధులే అంటూ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి కర్నూలు జిల్లా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా కన్వీనర్ లింగన్న ఘనంగా సన్మానించి వీరు సకలాంగుల వలె సామాజిక రాజకీయ సంక్షోమ విద్య వైద్య ఉపాధి అన్ని రంగాలలో ఏమాత్రం తీసుకోరు అంటూ కర్నూలు డీఎస్పీ పోలీస్ డిపార్ట్మెంట్ తరపున లింగన్నకు మేమున్నాము అంటూ ప్రోత్సహించారు, బ డి బయట పిల్లల కోసం నిత్యం కృషి చేస్తున్న లింగన్నను రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ జి నారాయణస్వామి గారు ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో దివ్యాంగులు సోదరులు ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయానికి హుండి విరాళం



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 13 రిపబ్లిక్ న్యూస్**

చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలోని గడ్డం వారి పల్లి ఎస్సీ కాలనీ లోని శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయాని కి పూతపట్టు మండల ఎంపీపీ బి.కుమారి, బి.చంద్ర ఆలయంలో అభిషేకం నిర్వహించి, ఆలయముకు హుండి విరాళముగా అందజేశారు. వారికి ఆలయ కమిటీ చైర్మన్ తోటి గిరి బాబు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శివకుమార్ స్వామి,తోటి ఓబులప్ప, చింతలపల్లి కాటమయ్య, గడ్డం వారి పల్లి గ్రామస్తులు,భక్తాదులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజనాల బండ పై విశేష పూజలు



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 13 రిపబ్లిక్ న్యూస్**

రాష్ట్రంలోని సత్య ప్రమాణాలకు పేరుగాంచిన మండలంలోని రాజనాల బండ పై శనివారం విశేష పూజలు జరిగాయి. టీటీడీ ఆధ్వర్యంలో ఉదయాన్నే ప్రధానార్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శ్రీ నరసింహ స్వామి క్షేత్రపాలకుడు ప్రసన్న ఆంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కొందరు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదాలు వేసుకొని వెళ్లారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది. విశేష సంఖ్యలో వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు టీటీడీ సిబ్బంది అందించారు.

## ప్రశాంతంగా ముగిసిన జవహర్ నవోదయ పరీక్షలు



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 13 రిపబ్లిక్ న్యూస్** మండల కేంద్రమైన చౌడేపల్లి లో గల ఉన్నత పాఠశాలలో జవహర్ నవోదయ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ పరీక్షలు జవహర్ నవోదయ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశానికి గాను జరుగుతున్నట్లు ఎంఈఓ కేశవరెడ్డి తెలిపారు. ఇంగ్లీష్ మీడియం లో 124 మంది తెలుగు మీడియంలో 36 మంది మొత్తం 160 మంది విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆయన వివరించారు. ఇందులో బాలురు 89 మంది 71 మంది బాలికలు రాయాల్సి ఉండగా 24 మంది పరీక్షలకు హరాజరయ్యారన్నారు. చీఫ్ సూపర్ండెండెంట్గా ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి ,సిఎల్వో సెంటర్ లెవెల్ అబ్జర్వర్ గా నవోదయ పాఠశాల అధికారి శారద ల పర్యవేక్షణలో పరీక్షలు జరిగాయన్నారు. చౌడేపల్లి తహసిల్దార్ పార్వతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాటసాని ఉమామహేశ్వరమ్మ కి
## జన్మదిన శుభాకాంక్షలు- కాటసాని అభిమానులు



**ఓర్వకల్లు ప్రతినిధి, డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)** శనివారంరోజు వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ కి జన్మదినం సందర్భంగా. కాటసాని రాంభూపాల్ రెడ్డి నివాసంలో అమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అమ్మ చేత కేక్ కట్ చేయించి, పుష్ప గుచ్చాలు అందజేసి అమ్మకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్పొరేటర్లు, అనుబంధ విభాగాలో వివిధ హెూదాల్లో ఉన్నవారు,యువత విభాగం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు.పాల్గొన్నారు.

# నకిలీ ఏపీకే ఫైల్స్‌తో సైబర్ మోసాలు

### చలాన్ పేరుతో వచ్చే లింక్‌లను క్లిక్ చేయవద్దు : జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరిక

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 13)**

కర్నూలు జిల్లా ప్రజలు నకిలీ ఏపీకే ఫైల్స్ ద్వారా జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సూచించారు. ఇటీవల ట్రాఫిక్ ఈ చలానా ఏపీకే ఆర్టీవో చలన ఏపీకే, ఈ చలానా ఏపీకే, పీఎం కిసాన్ ఏపీకే, ఎస్బిఐ రివార్డ్స్ ఏపీకే వంటి పేర్లతో నకిలీ లింక్‌లు వాట్సాప్ గ్రూపులు, ఎస్ఎంఎస్ లు, ఇతర సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతున్నాయని తెలిపారు.ఈ లింక్‌లను క్లిక్ చేసి డౌన్‌లోడ్ చేస్తే మొబైల్ ఫోన్‌లోని రహస్య సమాచారం, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటిపి లు సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. తద్వారా బాధితుల ఖాతాల్లోని డబ్బులు దోచుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.



నకిలీ ఏపీకే ఫైల్‌ను ఇన్‌స్టాల్ చేస్తే అది వినియోగదారుడి అనుమతి లేకుండానే ఎస్ఎంఎస్ లను యాక్సెస్ చేసి, క్రెడిట్ కార్డులు, బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన వివరాలను సేకరిస్తుందని తెలిపారు. అంతేకాకుండా మొబైల్ ఫోన్‌ను రిమోట్ ద్వారా నియంత్రించే స్థాయికి నేరగాళ్లు చేరుతున్నారని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు. గుర్తు తెలియని లేదా అనధికార లింక్‌లను క్లిక్ చేయకూడదని, ఏపీకే ఫైల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయవద్దని అన్నారు. యాప్స్‌ను ఎల్లప్పుడూ గూగుల్ ప్లే స్టోర్ నుంచే డౌన్‌లోడ్ చేసుకోవాలని, వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే సందేశాలను గుడ్డిగా నమ్మవద్దని సూచించారు.

అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లయితే వెంటనే సంబంధిత బ్యాంక్ లేదా కార్డు సంస్థలను సంప్రదించి ఖాతాలను బ్లాక్ చేయాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడిన వారు వెంటనే 1930 కు కాల్ చేయాలని లేదా **www.cybercrime.gov.in** ద్వారా ఫిర్యాదు చేయాలని జిల్లా ప్రజలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# రహదారి ప్రమాదాల నివారణపై కర్నూలులో విస్తృత అవగాహన

### ప్రతి శనివారం రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహించాలి - డీఐజీ డా. కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 13)**

రహదారి ప్రమాదాలను నియంత్రించడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి శనివారం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని వారు తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్‌స్టేషన్ పరిధులలో పోలీసు అధికారులు ప్రజలతో సమావేశాలు నిర్వహించి రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు.

ఈ సమావేశాల్లో మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్‌తో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు.

# వైయస్సార్ కాంగ్రెస్ విద్యార్థి విభాగం కటికె గౌతమ్ ను
# అభినందించిన జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి

### 6వేల సంతకాల పత్రాలను ఎస్వీ మోహన్ రెడ్డి కి అందించిన కటికె గౌతమ్





**కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమం సంతకాల సేకరణ లో భాగంగా శనివారం రోజు కర్నూలు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే శ్ ఎస్వీ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కటికె గౌతమ్ ఆధ్వర్యంలో కర్నూలు లోని పలు కళాశాలల నుండి సేకరించిన 6,000 సంతకాల పత్రాలను జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి కి అందించడం జరిగింది,ఇందుకుగాను ప్రత్యేకంగా ఎస్వీ మోహన్ రెడ్డి విద్యార్థి విభాగం ను మీడియా సమావేశంలో గౌతమ్ తో పాటు సంతకాల సేకరణ కు కృషి చేసిన తిరుమలేష్,కోట్ల మధు, ఏజాస్,శ్రీధర్ లను అభినందించడం జరిగింది.ఈ సంతకాల సేకరణ విద్యార్థుల నుండి ముఖ్యంగా ఎవరైతే వైద్యవిద్యా చదవబోయే నీట్ రాయబోయే విద్యార్థుల నుండి సేకరించిన విద్యార్థినీవిద్యార్థుల సంతకాల అభిప్రాయ సేకరణ పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది.

ఈ సంతకాల సేకరణ కార్యక్రమం కేవలం సంతకాలతోనే కాకుండా ప్రతీ కళాశాలలో ఒక్కో తరగతి గదికి వెళ్లి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మెడికల్ కాలేజీల ఏర్పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని పీపీపీ పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యానికి ఇవ్వడం ప్రజా ధనాన్ని ప్రజల ఆస్తిని దోచుకోవడం అని,ముఖ్యంగా పేద విద్యార్థుల నుండి వైద్య విద్య ను దూరం చేయడమే అని విద్యార్థుల నుండి సంతకాల సేకరణ పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది.

ఈ సంతకాల సేకరణ కార్యక్రమం ఇంతటితోనే ఆగదని ఈ కూటమి ప్రభుత్వం పీ పీ పీ విధానం ను వెనక్కు తీసుకునే వరకు వివిధ రూపాల్లో మరెన్నో ప్రజా విద్యార్థి ఉద్యమాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం గా బలోపేతం చేస్తామని రాష్ట్ర అధికార ప్రతినిధి కటికె గౌతమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# శ్రీరామ కాలనీలో సుమారు 100 కుటుంబాలకు
# మురుగు నీరు పోవడానికి కాలువలు సిసి రోడ్లు వెయ్యాలి





### దంభోళం శ్రీనివాసరావు డిమాండ్

**కల్లూరు ప్రతినిధి, డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**

శనివారం,కర్నూల్ నగరంలో 52 వార్డులు ఉన్నాయి అందులో భాగంగానే గుత్తి పెట్రోల్ బంక్ సమీపాన శ్రీరామ కాలనీ ఉన్నది ఈ కాలనీలో80/144_c

సుమారు 100 కుటుంబాలు ఉన్నాయి ఇక్కడ కొన్ని సంవత్సరాలు నుంచి జీవనం సాగిస్తూ నివసిస్తున్న వీరికి మౌలిక వసతులు లేవు మురుగునీరు పోవడానికి కాలువలు లేక రోడ్డు అంతా బురద మయంగా మారింది కారణం మురుగు నీరు పోవడానికి కాలువలు లేనందున ప్రతినిత్యం ప్రజలు నడిచే దారి మీద మురుగునీరు చేరి మురుగు గుంతల మారింది ఈ గుంతలలో ఈగలు దోమలు పందులు చేరి ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు డెంగు మలేరియా చర్మ వ్యాధులు రావడానికి కారణాలవుతున్నాయి మరియు వర్షం వచ్చిందంటే ఇక్కడ అంతా ఒక చిన్న నీటి కుంటలుగా మారినాయి కొన్ని సందర్భాలలో ఇంటికి పోయే మార్గంలో కింద పడిన సందర్భాలు చాలా ఉన్నాయి ఏదైనా పెళ్లిళ్లకు పండగలకు స్కూళ్లకు ఆసుపత్రులకు కూరగాయలు కిరాణం సరుకులు తెచ్చుకోవాలంటే నరకయాతన పడుతున్న ఈ ప్రజల సమస్య తీరాలంటే ఈ శ్రీరామ కాలనీ కి మురుగు నీరు పోవడానికి మురుగు కాలువలు సిసి రోడ్లు వేసి వీళ్ళ సమస్యలు నెరవేరాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కోరుకుంటుందని దంభోళం శ్రీనివాసరావు అన్నారు

ఈ కార్యక్రమంలో ఇబ్రహీం కాలనీవాసులు, సోమశేఖర్, గిరి నాగభూషణరావు శేఖర్ నాగరాజు మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు

# జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా మల్లెల సీతమ్మ నియామకం

## - ఎమ్మెల్యే తాతయ్య అభినందనలు






**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా జగ్గయ్యపేట పట్టణం విలియం పేటకు చెందిన మల్లెల సీతమ్మ (W/O మల్లెల కొండయ్య) ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
ఈ సందరరేగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో మల్లెల సీతమ్మ ను కుటుంబ సభ్యులు మరియు వార్డు సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మల్లెల సీతమ్మ ను అభినందించి, ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, ఏలూరు గోపాలరావు,గుత్తికొండ శ్రీనివాసరావు, కర్ల జోజి, మారేపల్లి భాష, గింజపల్లి క ృష్ణ, మల్లెల సురేష్, అడపా సత్యం, మారేపల్లి క్రీస్తు రాజు, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భవాని దీక్ష విరమణ సేవల్లో జిల్లా ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు



**విజయవాడ డిసెంబర్13 (రిపబ్లిక్ న్యూస్)**
ఇంద్రకీలాద్రిలో జరుగుతున్న భవాని దీక్షల విరమణ సేవల్లో జిల్లా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుకుగా పాల్గొంటున్నారు. ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మేరిస్టెల్లా కళాశాల, విజయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాల ల నుంచి మొత్తం 100 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భవాని దీక్షల విరమణకు వచ్చిన భక్తుల నుంచి అభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నారు. దేవస్థానం అధికారుల పిలుపుమేరకు కృష్ణా యూనివర్సిటీ ఆధ్వర్యం లోని ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ నెల 11 నుంచి 15 తేదీల వరకు దేవస్థానం వారు భక్తులకు అందిస్తున్న సదుపాయాలపై అభిప్రాయ సేకరణ చేపడుతున్నారని జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు దేవస్థానం వారు కల్పించిన సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వాలంటీర్లు పేర్కొన్నారు. భక్తుల అభిప్రాయాలను నమోదు చేసి దేవస్థానం అధికారులకు నివేదికగా అందజేయనున్నట్లు తెలిపారు.

# కూటమితోనే నగరాభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ -కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు**

**వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో విజయ దుందుబి మోగిస్తాంఎంపీ అంబికా**

**ఎంపీ అంబికాతో కలిసి పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**రూ.కోటి 40 లక్షలతో రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాల్ ప్రారంభం**



**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):**
నగరంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. శనివారం ముందుగా రాంనగర్ పార్కు వద్ద రూ. 82 లక్షలతో సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. శ్రీకంఠం సర్కిల్ వద్ద రూ. 40లక్షల రూపాయలతో సిసి డ్రైన్ కు భూమి పూజ చేశారు. ఉమానగర్ రూ. 20 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. హౌసింగ్ బోర్డు లోని ఎస్బిఐ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే స్వయంగా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో నగరాన్ని నాశనం చేశారన్నారు. ఎక్కడ చూసినా రోడ్లు, డ్రైనేజీలు సమస్యలు కనిపిస్తున్నాయన్నారు. ఒకటిన్నర ఏడాదిలోని కోట్ల రూపాయలతో అన్ని డివిజన్లోనూ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న రుద్రంపేట రోడ్డు, రాంనగర్ 80 ఫీట్ రోడ్లను పూర్తి చేశామన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెంటనే స్పందిస్తున్నారని.. గతంలో ఎప్పుడూ లేనివిధంగా నగరంలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నారన్నారు. ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి.. నగరాన్ని సుందరంగా మారుస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో నగరంలో దుందిబి మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు

# వేదాద్రి క్షేత్రంలో ఘాట్ రోడ్డుకు ఘన ప్రారంభోత్సవం










**ఎన్టీఆర్ జిల్లా వేదాద్రి డిసెంబర్13 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామంలో వెలసిన శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం కొండపై వేంచేసి యున్న స్వయంభు శ్రీ జ్వాల నరసింహ స్వామి వారి దేవస్థానానికి భక్తుల సౌకర్యార్థం నిర్మించిన ఘాట్ రోడ్డును ఈరోజు ఉదయం ఘనంగా ప్రారంభించారు. డా.ఉప్పాలపాటి శ్రీహరి మరియు వారి సహచరుల సహకారంతో నిర్మితమైన ఈ ఘాట్ రోడ్డును ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు మరియు స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, ఘాట్ రోడ్డుతో భక్తులకు దర్శన సౌకర్యం మరింత మెరుగుపడుతుందని, వేదాద్రి క్షేత్ర అభివ ృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ రహదారి వల్ల కొండపై ఉన్న ఆలయానికి చేరుకోవడం సులభతరం కావడంతో పాటు, భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముప్పాళ్ళ గ్రామంలో రక్షిత మంచినీటి పనుల పరిశీలన





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో బీసీ, ఎస్సీ కాలనీలకు మరియు జిల్లా పరిషత్ హై స్కూల్‌కు సరఫరా చేయనున్న రక్షిత మంచినీటి పైప్‌లైన్ పనులు, వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం పరిశీలించారు. ఈ సందరరేగా గ్రామ సర్పంచ్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్, కూటమి నేతలు ఆమెతో కలిసి పాల్గొన్నారు.పనుల పురోగతిపై అధికారు లను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ నిరీ?త గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకోసం అవసరమైన మౌలిక వసతుల అభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఆమె తెలిపారు. ఈ రక్షిత మంచినీటి పనులు పూర్తయితే బీసీ, ఎస్సీ కాలనీల ప్రజలు అలాగే పాఠశాల విద్యార్థులకు శాశ్వతంగా తాగునీటి సదుపాయం అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యేపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎ.కొండూరులో సీకేడీపై పట్టు

## నిరంతర ఆరోగ్య చర్యలతో తగ్గిన వ్యాధి తీవ్రత



**ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు డిసెంబర్13 (రిపబ్లిక్ న్యూస్)**
ఎ.కొండూరు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎ.కొండూరు ప్రాంతంలో చేపట్టిన నిరంతర ఆరోగ్య చర్యలతో మూత్రపిండ వ్యాధి (సీకేడీ) తీవ్రత గణనీయంగా తగ్గిందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఎం. సుహాసిని తెలిపారు. రోగుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రత్యేక కార్యాచరణ అమలుచేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. గ్రామస్థాయి లోనే జీవనాధార చికిత్సలు అందుబాటులో ఉంచామని, ఎ.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన నాలుగు పడకల డయాలసిస్ కేంద్రం ద్వారా ప్రస్తుతం 26 మంది రోగులు సేవలు పొందుతున్నారని తెలిపారు. విజయవాడ వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే డయాలసిస్ సదుపాయం కల్పించడంతో రోగులకు ఆర్థిక, శారీరక భారాలు తగ్గాయని పేర్కొన్నారు. డయాలసిస్‌పై ఉన్న ప్రతి రోగికి ప్రభుత్వం నెలకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు.కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సమగ్ర వైద్య పర్యవేక్షణ అందించేం దుకు నెఫ్రాలజిస్ట్ ఓపీ సేవలను విస్తరించామని డీఎంహెచ్వో తెలిపారు. ఈ సేవల ద్వారా నిపుణుల సలహాలు, మందుల సర్దుబాటు, అవసరమైన సూచనలు అందడంతో వ్యాధిని తొలిదశలోనే గుర్తించి నియంత్రించే అవకాశం ఏర్పడిందన్నారు.

**సర్వేలతో స్పష్టత**

జిల్లా కలెక్టర్ మార్గనిర్దేశనలో ప్రత్యేక సర్వేలు నిర్వహిస్తున్నా మని, మొదటి సర్వేలో గుర్తించిన 242 కేసులు ఇటీవల గణనీయంగా తగ్గినట్లు తెలిపారు. నిరంతర మందుల వినియోగం, జీవనశైలి మార్పులు, వైద్య పర్యవేక్షణ కారణంగా కొందరు పూర్తిగా కోలుకోగా, మరికొందరిలో వ్యాధి తీవ్రత తగ్గిందన్నారు. డయాలసిస్ అవసరమైన రోగుల సంఖ్య స్థిరంగా ఉండటం చేపట్టిన చర్యల ఫలితాలను సూచిస్తోందన్నారు. మూత్రపిండ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మందులు, పోషక సప్లిమెంట్లు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నా మని, అవసరమైన వారికి రక్త, మూత్ర పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**సమగ్ర భద్రత**

డయాలసిస్ సహా ఇతర చికిత్సల కోసం ప్రత్యేక రవాణా సౌకర్యం కల్పించామని, సంక్లిష్ట స్థితిలో ఉన్న రోగులను ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నా మని చెప్పారు. తండాల్లో ట్యాంకర్ల ద్వారా శుభ్రమైన తాగునీటిని సరఫరా చేస్తున్నామని, సురక్షిత తాగునీటి వినియోగం, ఆరోగ్యకర జీవనశైలిపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎ.కొండూరులో కిడ్నీ వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, వదంతులను నమ్మవద్దని ప్రజలను కోరారు.

# నందిగామలో విలేకరుల సమావేశం నిర్వహించిన

## మాజీ ఎమ్మెల్యే డా.మొండితోక జగన్ మోహన్ రావు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్14 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామలో శనివారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నందిగామ మాజీ ఎమ్మెల్యే డా. మొండితోక జగన్ మోహన్ రావు ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “చంద్రబాబు ప్రభుత్వం నూటికి నూరు శాతం పిచ్చి ప్రభుత్వం. రాష్ట్రంలో ప్రజా ప్రయోజనాలు కాదు, కేవలం ప్రైవేట్ ప్రయోజ నాలకే పాలన సాగుతోంది” అని అన్నారు.నందిగామలో ప్రస్తుతం ఎమ్మెల్యే ఎవరో కూడా ప్రజలకు తెలియని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. రైతుల సమస్యలు, ఆవేదన, పత్తి కొనుగోళ్ల సమస్యలపై ప్రస్తుత ఎమ్మెల్యేకు కనీస అవగాహన లేదని విమర్శించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం ప్రారంభించిన తర్వాతే ప్రభుత్వం కదిలిందని తెలిపారు. కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ పరిధిలో ఇప్పటివరకు మినుములు, పెసలు, అపరాలు ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆరోపించారు. కపాస్ యాప్ ద్వారా దళారుల దోపిడీపై ప్రశ్నించాకే ప్రభుత్వం నిద్రలేచిందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే రెండు సంవత్సరాల పాలనలో నందిగామకు సాధించింది ఏమిటని ప్రశ్నించారు. గత వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి మంజూరు చేసిన 100 పడకల ఆసుపత్రిని తమ ఘనతగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.
అక్రమ ఇసుక, గ్రావెల్ తవ్వకాల పై ఎమ్మెల్యే%–%ఎంపీలకు ఉన్న శ్రద్ధ రైతుల సమస్యలపై లేదని విమర్శించారు. రాఘవపురంలో అక్రమ గ్రావెల్ తవ్వకాల వల్ల రెండు ప్రాణాలు కోల్పోయిన ఘటనకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. గత ఐదేళ్ల వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి, మిర్చి, పప్పుధాన్యాల కొనుగోళ్లు జరిగాయని గుర్తుచేశారు. కానీ నేటి కూటమి పాలనలో రైతులకు పట్టించుకునే నాథుడే లేడన్నారు. తమపై గతంలో చేసిన అవినీతి ఆరోపణలను ఇప్పుడు అధికారంలో ఉన్నవారే నిరూపించాలని సవాల్ విసిరారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించ డమే కూటమి ప్రభుత్వలక్ష్యమా అని ప్రశ్నించారు. పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రైవేట్ వ్యక్తులకు మేలు చేయడానికే ఈ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీ

## మచ్చా రామలింగారెడ్డి -రాష్ట్ర అధ్యక్షులు ఏపీ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్

**అనంతపురం క్రీడలు, డిసెంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** ఉద్యోగుల ఐక్యత కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగస్తులకు ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఉద్యోగులకు స్ఫూర్తినిస్తుందని ఏపీ వెటర్నస్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి పేర్కొన్నారు. జిల్లా వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫాదర్ ఫెర్రర్ ఎంప్లాయిస్ క్రికెట్ టోర్నమెంట్ సెమీఫైనల్ పోటీలు ఆర్డిటి మైదానంలో ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మచ్చా రామలింగారెడ్డి గౌరవ అతిథిగా యుగంధర్ రెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి, ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు జాయింట్ సెక్రెటరీ శ్రీధర్ ఇతర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





### క్రీడలు నూతన ఉత్సాహాన్ని నింపుతాయి

ఈ సందర్భంగా ముఖ్య అతిథి మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా జిల్లాలో ఉద్యోగుల కోసం ఒక ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని తెలియజేశారు. నిత్యం పనిఒత్తిడిలో ఉన్నటువంటి ఉద్యోగులకు ఇటువంటి పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో నూతన ఉత్సాహాన్ని నింపడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. జిల్లాలోని 20 టీములు ఉద్యోగస్తుల క్రికెట్ జట్లు ఈ పోటీల్లో పాల్గొనడం ఒక మంచి పరిణామం అని ఇది ఇతర జిల్లాలకు కూడా స్ఫూర్తినిస్తుందన్నారు. ఇటువంటి పోటీలు నిత్యం నిర్వహించడం ద్వారా ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

### గత 30 సంవత్సరాలుగా మచ్చా ఆధ్వర్యంలో క్రీడలు

జిల్లా కార్యదర్శి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉద్యోగులకు ప్రత్యేక టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. గత 30 సంవత్సరాలుగా మచ్చా రామలింగారెడ్డి నాయకత్వంలో ఈ టోర్నమెంట్ జరుగుతున్నాయని ఇది ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. మొదటి సెమి ఫైనల్ మ్యాచ్ గుంతకల్ రైల్వే జట్టు, కదిరి టీచర్స్ జట్లు మధ్య సెమీఫైనల్ పోటీని మచ్చా రామలింగారెడ్డి బ్యాటింగ్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అంపైర్లు వెంకటేష్ నవీన్ సీనియర్ క్రికెటర్లు వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. నేడు ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉంటుందని అనంతరం విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.విజయరాజు తెలిపారు

# నిరుద్యోగ యువతకు ఉచిత బ్యాంక్ కోచింగ్

### విద్యార్థినులకు ఉచిత శిక్షణ, వసతి భోజన సదుపాయాలు

### హాస్టల్ సదుపాయాల కోసం రూ.42 వేల చెక్కు అందజేత




**శ్రీ సత్యసాయి క్రీడలు, డిసెంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):**ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ, ప్రతిభావంతులైన యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సంస్కృతి సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత బ్యాంకింగ్ కోచింగ్ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోంది. కార్యక్రమంలో భాగంగా శనివారం సంస్కృతి సేవా సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి ధర్మవరం నుండి ఎంపికైన 12 మంది ప్రతిభావంతులైన విద్యార్థినులకు ఒక నెలకు హాస్టల్ భోజన సదుపాయాల నిమిత్తం రూ.42 వేల చెక్కును నంద్యాల జిల్లా 'గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సంస్థ' నిర్వాహకులకు అందజేశారు.ఒక సంవత్సరం పాటు సంపూర్ణ ఉచిత సదుపాయాలు సంస్కృతి సేవా సంస్థ తరపున12 మంది ఎంపికైన విద్యార్థినులకు ఒక సంవత్సరం పాటు ఉచిత బ్యాంకింగ్ కోచింగ్, ఉచిత వసతి, భోజన సదుపాయాలు,అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన శిక్షణఅందిస్తూ, వారు బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగం సాధించే విధంగా పూర్తి స్థాయిలో ప్రోత్సాహం, మార్గనిర్దేశం అందిస్తున్నారు.

**మంత్రి సత్య కుమార్ ప్రేరణతో కార్యక్రమం**

ఈ శిక్షణా కార్యక్రమం రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రేరణతో అమలవుతోంది.యువతకు విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి అవసరమని, ప్రత్యేకించి గ్రామీణ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినులకు సరైన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని మంత్రి స్పష్టంగా తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి సత్యకుమార్ పూర్తి మద్దతు అందించారు.

# కల్లూరు బిఆర్ అంబేద్కర్ కాలనీవాసులకు పట్టాలు ఇవ్వాలి

### -పాణ్యం ఎమ్మెల్యే కు వినతి పత్రం

### ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు :సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి



**కల్లూరు ప్రతినిధి, డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో శనివారం రోజు కల్లూరు మండలం బిఆర్ అంబేద్కర్ కాలనీ వాసులకు పట్టాలు ఇవ్వాలని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది,ఇచ్చిన వారిలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి శాఖ నాయకులు శీను సత్యం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య రాముడు మరియు కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే తో సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 2012 సంవత్సరంలో పగిడాల నాగిరెడ్డి తో సెంటు 30 వేల రూపాయలకు ప్రకారం దాదాపు 100 కుటుంబాలు కొనుగోలు చేయడం జరిగినది కొనుగోలు చేసిన వారందరూ రిజిస్ట్రేషన్ కోసం అనేకసార్లు నాగిరెడ్డి చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయింది తీరా ఆ స్థలాన్ని అంతా కూడా ప్రైవేట్ వ్యక్తులు గూండాలు స్వాధీనం చేసుకోవాలని అక్కడ నివసిస్తున్న వారిపై దాడులు చేస్తున్న సందర్భంగా ఇది లేని పక్షంలో వారందరూ కూడా సిపిఐ పార్టీని ఆశ్రయించి మాకు సిపిఐ పార్టీ అండ కావాలని కోరడంతో అక్కడున్న వారి కోసం పార్టీ జెండాను నాటి ప్రైవేటు వ్యక్తులు నుండి గూండాలనుండి వాళ్లకి ఎలాంటి భయం లేకుండా అండగా నిలిచింది సిపిఐ ఆ స్థలం పైన పూర్తిస్థాయి ఎంక్వయిరీ చేయగా ఆ స్థలమంతా కూడా వాక్ఫ బోర్డు స్థలం అని తేలడంతో వక్ఫ బోర్డ్ చైర్మన్ ని కలిసి ఇన్ని రోజులుగా వీరు అనేకమంది చేతుల్లో మోసపోయారని ఈ స్థలం వారికే నామినల్ లీజ్ ఇవ్వాలని కోరడంతో వారు అంగీకరించడం జరిగినది ఈ విషయాలన్నీ పాణ్యం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వారి సమస్య పరిష్కారం కోసం చైర్మన్ కి ఎమ్మెల్యే లెటర్ ఇవ్వడం జరిగినది ఈ సమస్యను పరిష్కారం కోసం తక్షణమే చొరవ తీసుకోవాలి చర్యలు తీసుకోవాలని వక్ఫ బోర్డు అధికారులను కోరడం జరిగింది

# ప్రభుత్వ ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

### ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ

**అనంతపురం వైద్యం, డిసెంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రి అంటే భయపడే రోజుల పోయి సిబ్బంది మంచి సేవ చేయాలని, ఆసుపత్రిలో రోజురోజు అనేక వసతులు ఏర్పాటు చేస్తున్నామని, వీలైనంత ఎక్కువ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మీనాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాటరింగ్ వెంకట రమణ 20 స్ట్రెచర్స్ ను ప్రభుత్వ ఆసుపత్రికి ఉచితంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు చేతుల మీదుగా అందజేశారు.





**త్వరలో సెంట్రల్ ల్యాబ్ ఏర్పాటు చేస్తాం**

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇప్పటికే రాయలసీమలో అనంతపురం ఆసుపత్రిలో మదర్ మిల్క్ సెంటర్ ఏర్పాటు చేశారని, ప్రజల నుంచి మంచి ఆదరణ పెరుగుతున్నదని తెలిపారు. పేషంట్ బంధువుల కొరకు విశ్రాంతి గదులు కడుతున్నామని, త్వరలో సెంట్రల్ ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వైద్య విద్యార్థుల కొరకు సిఎస్ఆర్ కింద స్పెషల్ బస్సు ఏర్పాటు చేస్తున్నారని తెలియజేశారు. ఆసుపత్రికి 20 స్ట్రెచర్స్ అందచేయడం చాలా సంతోషమని, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత, హాస్పిటల్ కమిటీ సభ్యులు రత్నమయ్య, నరసింహులు, హాస్పటల్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, ఏఓ మల్లికార్జున, వివిధ విభాగాల డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం.!

### రాష్ట్ర మంత్రులు ఆనం రామ నారాయణరెడ్డి, ఎన్ఎండి ఫరూక్




**నంద్యాల డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)** :నంద్యాల జిల్లాలోని దేవాలయాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామ నారాయణరెడ్డి స్పష్టం చేశారు. నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని ప్రాచీన, చారిత్రక దేవాలయాల పునరుద్ధరణకు, జీర్ణోద్ధరణకు ప్రత్యేక నిధులు కేటాయించి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ఇందుకోసం వసతి గృహాలు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులను మెరుగు పరుస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు.

# దొంగ సంతకాలు కోటి

### వైసీపీపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఘాటు విమర్శలు -రూ.23.87లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

### మెడికల్ కళాశాలలు ఎందుకు పూర్తి చేయలేదన్న దగ్గుపాటి -పరామకణి దగ్గర నుంచి కండువాల వరకు అంతా అవినీతే

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** మెడికల్ కళాశాలలు తెచ్చామని చెప్పుకుంటున్న వైసీపీ నాయకులు.. వారి ప్రభుత్వ హయాంలో ఎందుకు పూర్తి చేయలేదని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిలదీశారు. అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 20 మంది లబ్ధిదారులకు రూ.23 లక్షల 87 వేల రూపాయల చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



**క్యాన్సర్ బాలుడికి వైద్యం ఖర్చు 12 లక్షల సాయం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా అర్బన్ నియోజకవర్గానికి నాలుగు కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారన్నారు. 349మందికి సాయం అందిందన్నారు. అర్బన్ నియోజకవర్గంలోని ఒక బాలుడికి క్యాన్సర్ వస్తే రూ. 18 లక్షల రూపాయలు ఖర్చవుతుందని వైద్యులు చెబితే.. మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకుని బెంగళూరులోని ఆసుపత్రి వారితో మాట్లాడారన్నారు. రూ.12 లక్షల రూపాయలు ఎల్.ఓ.సి ద్వారా సాయం చేశారన్నారు. ఇవాళ ఆ బాలునికి ఆపరేషన్ జరుగుతోందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు జీర్ణించుకోలేక మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ అంటూ డ్రామాలకు తెరలేపారన్నారు. వైసిపి హయాంలోని మెడికల్ కళాశాల వచ్చి ఉంటే... వారు ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. వచ్చిన మెడికల్ సీట్లు వెనక్కు వెళ్లిపోతాయన్న ఉద్దేశంతో పిపిపి మోడల్లో తాము నిర్మాణాలు చేపడుతుంటే దాన్ని భూతద్దంలో చూపిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

**జగన్ ది రాష్ట్రంలో పిచ్చి తుగ్లక్ పాలన**

కోటి సంతకాలు అంటూ కొందర్ని బెదిరించి మరికొన్ని చోట్ల వైసిపి కార్యకర్తలే పదేపదే సంతకాలు చేసుకున్నారన్నారు. దాన్ని ఏదో విజయవంతమైనట్టుగా చెప్పుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఒక పిచ్చి తుగ్లక్ పాలన కొనసాగిస్తూ సర్వనాశనం చేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేశారు. జగన్ వ్యవస్థల్ని సర్వనాశనం చేస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిన్నింటినీ మళ్లీ గాడిలో పెట్టారన్నారు. ఈ ప్రభుత్వం కూల్చే ప్రభుత్వం కాదని.. అభివృద్ధి చేసే ప్రభుత్వం అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రూ.20 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడలు వచ్చాయని, 20 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఒక పరిశ్రమమైన వచ్చిందా ఒక ఉద్యోగమైనా ఇచ్చారా అని నిలదీశారు. పైగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ సీఎం పర్యటనలు సాగేవన్నారు. గతంలో సమోసాలకు, టీలకే కోట్ల రూపాయలు బిల్లులు చేసుకున్నారన్నారు. పరకామణి వద్ద నుంచి అన్నిచోట్ల కుంభకోణాలకు తెరలేరన్నారు. లడ్డూలు కల్తీ చేయడమే కాకుండా చివరికి ఆశీర్వచనాల కండువాల్లో కూడా రూ.50 కోట్లు దోచేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి విమర్శలు చేశారు.

# తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఎమ్మెల్యే ఎల్ ఓ సి

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** వత్సవాయి మండలం, వేముల నర్వ గ్రామానికి చెందిన చినతల దేవి తీవ్రమైన అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాల్సి వచ్చింది. ఆర్థిక సమస్యల వల్ల ఆమె చికిత్స సవాళ్లతో ఎదుర్కొన్న విషయం మాజీ ఎంపీటీసీ చిట్టూరి సుభాష్ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కు తెలిపారు. ఈ సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే తక్షణమే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేశారు. ఫలితంగా రూ.1,25,000/- LOC మంజూరు చేయబడింది.

ఈనాడు న్యూస్ ప్రకారం, ఎమ్మెల్యే ఎల్ ఓ సిను నేరుగా బాధిత కుటుంబానికి అందజేశారు. బాధితులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మరియు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# పిల్లలకు అ,ఆలు నేర్పే తల్లి అంగన్వాడీ కార్యకర్తే

**పరిటాల సునీత**

**అలాంటి తల్లులపై కేసులు పెట్టించిన చరిత్ర వైసీపీ ప్రభుత్వానిదే**

**అంగన్వాడీలకు సెల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత**

**అంగన్వాడీల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానన్న ఎమ్మెల్యే సునీత**

**పిల్లల్ని సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని ఎమ్మెల్యే సూచన**



**శ్రీ సత్య సాయి (రామగిరి), డిసెంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):** పిల్లలకు అన్నం తినిపించడం, అ,ఆలు నేర్పే మొదటి తల్లులు అంగన్వాడీ కార్యకర్తలేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి ఎంపీడీవో కార్యాలయంలో అంగన్వాడీలకు సెల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాలలోని అంగన్వాడీలకు సెల్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో ఆరు మందికి, రామగిరి మండలంలో నలుగురికి, కనగానపల్లి మండలంలో ఎనిమిది మందికి మొత్తం 18 మంది అంగన్వాడీ మినీ వర్కర్స్ ను మెయిన్ వర్కర్స్ గా ఉన్నతీకరించారు. వారికి ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే పరిటాల సునీత అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు సెల్ ఫోన్లను పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో సెల్ ఫోన్ ధర రూ. 12 వేల 500 రూపాయలు వెచ్చించి మీకు ఈ సెల్ ఫోన్లు అందించిందన్నారు. అంగన్వాడీలు ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన.. తదితర యాప్ లు, పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు.. వంటి వాటిని నమోదు చేయాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని 6 మండలాల్లోని 349 సెంటర్లలోని అంగన్వాడీ వర్కర్లకు సెల్ ఫోన్స్ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో 171 అంగన్వాడీ సెంటర్ల వారికి సెల్ ఫోన్లు అందజేశామన్నారు. పిల్లలకు మరో తల్లిలాగా అన్నీ నేర్పేది అంగన్వాడీలేనన్నారు. రెండేళ్లు దాటిన తర్వాత నుంచి వారి గురించి అన్ని రకాలుగా తపన పడుతుంటారన్నారు. భోజనం తినేది నేర్పే దగ్గర నుంచి అ,ఆలు దిద్దేది నేర్పించే వరకు అన్నీ వారు ఒక తల్లిలా చూసుకుంటారన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండాలని.. ప్రభుత్వం నుంచి వచ్చే ఆహారాన్ని ఎప్పటికప్పుడు అందించాలన్నారు. పాడైపోయిన వాటిని పెట్టి ఇబ్బందికర పరిస్థితులు తీసుకురావద్దన్నారు. పిల్లల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అక్కడక్కడ జరిగే పొరుపాట్లు అందరికీ చెడ్డపేరు తెస్తాయన్నారు. గతంలో తాను స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో చేపట్టిన కార్యక్రమాలను గుర్తు చేశారు. అంగన్వాడీలకు అన్ని రకాలుగా అప్పట్లో అండగా ఉన్నామన్నారు. కానీ ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వేతనాలు, ఇతర సౌకర్యాల కోసం అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తే వారి పట్ల కనీస కణికరం లేకుండా ప్రవర్తించారన్నారు. తాము కూడా వారికి అప్పుడు అండగా నిలిచామన్నారు. ఇప్పుడు మీ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వద్దకు వెళ్తామని హామీ ఇచ్చారు. మీరు అడిగే న్యాయమైన డిమాండ్ల పరిష్కారమయ్యేందుకు చొరవ తీసుకుంటామన్నారు. మరోవైపు పిల్లలకు చిన్న వయసు నుంచే తల్లిదండ్రులు సెల్ ఫోన్లు అలవాటు చేయించారన్నారు. దీని వలన పిల్లలకు చాలా రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. తల్లిదండ్రులకు పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి ఇలాంటి వాటిపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కి సన్మానం చేసిన ఏపీ ఈడబ్ల్యూఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ జీ.నాగముని



**కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**

శనివారం రోజు,ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కర్నూలు పట్టణంలో డిప్యూటీ కమిషనర్ కార్యాలయము ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయనకు స్టేట్ గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే గౌరు.చరితారెడ్డి, ఏపీ ఈడబ్ల్యూఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ జీ.నాగముని లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూల బొకే చేతికి అందించి ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తో పాణ్యం ఎమ్మెల్యే గౌరు.చరిత రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని లు దేవాలయాల అభివృద్ధిపై, దేవాలయాల ఆస్తులపై ఉన్న సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు చంద్రశేఖర్, యేసురత్నం, హరికృష్ణ, కనకరాజు, బాలాజీ, పాల్ మరి కొంతమంది న్యాయవాదులు పాల్గొని, మంత్రికి శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించడం జరిగింది.

# వివిధ రాష్ట్రాల మేయర్ల కలయికతో సరికొత్త అంశాలకు వేదిక

**జగన్ ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ పై ప్రశంసల జల్లులు - మేయర్ మహమ్మద్ వసీం సలీం**







**అనంతపురం కార్పొరేషన్, డిసెంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చినటువంటి మేయర్లు ఆయా ప్రాంతాల్లో చేపట్టినటువంటి పనులు, చేపట్టబోతున్నటువంటి అంశాలు చర్చించడంతో సరికొత్త అంశాలకు మేయర్ల సమావేశం వేదికగా మారిందని అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం తెలిపారు. గుజరాత్ లోని సూరత్ లో రెండు రోజులపాటు జరుగుతున్న అఖిలభారత 116వ మేయర్ల సదస్సులో అనంతపురం మేయర్ వసీం పాల్గొని మాట్లాడారు. సూరత్ లోని మేయర్ల సదస్సులో జరుగుతున్న విషయాలను మేయర్ తెలియజేశారు. సూరత్ లో జరుగుతున్నటువంటి అఖిల భారత మేయర్ల సమావేశానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారన్నారు. మేయర్ల పదవీకాలంతోపాటు పార్టీలకు అతీతంగా మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి నగరాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించామన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి వల్ల తనకు మేయర్ గా అవకాశం రావడంతో అనంతపురం నగరం అభివృద్ధికి శ్రీకారం చుట్టడంతో పాటు పలు ప్రాంతాల్లో, దేశాల్లో జరిగినటువంటి మేయర్ల సమావేశానికి హాజరు కావడానికి అవకాశం వచ్చిందన్నారు. రష్యాలోని బ్రిక్స్ మేయర్ల సదస్సుకు, ఇరాన్,సౌత్ కొరియా, ఢిల్లీ, ముంబై, హర్యానా,కేరళ రాష్ట్రాల్లో జరిగినటువంటి సదస్సులో పాల్గొనడానికి నాకు అవకాశం వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి సచివాలయ వ్యవస్థ గురించి వివరించగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మేయర్లు చాలా మంచి నిర్ణయమని ప్రశంసించడంతోపాటు చాలా ఆసక్తిగా తెలుసుకు న్నారన్నారు. మా రాష్ట్రాల్లో కూడా సచివాలయ వ్యవస్థ ఉంటే బాగుంటుందని ఆయా ప్రాంతాల్లోని మేయర్లు తెలిపారన్నారు. అదేవిధంగా నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు అభివృద్ధి, అర్బన్ హెల్త్ సెంటర్లు, ఆర్.బి.కె కేంద్రాల గురించి వివరించామన్నారు. అర్హత ప్రామాణికంగా డిబిటి ద్వారా సంక్షేమ పథకాలు నేరుగా పేదల ఖాతాల్లోకి జమ చేయడం ఎక్కడ అవినీతికి తావు లేకుండా జరిగినట్లు వివరించామన్నారు. రాబోవు రోజుల్లో ఇలాంటి సదస్సును ఇండోర్లో నిర్వహించాలని మేయర్ల సదస్సులో తీర్మానించామన్నారు.

## బాల్ వివాహ్ ముక్త్ భారత్ క్యాంపెయిన్

**బాల్య వివాహాలు వద్దు బంగారు భవిష్యత్తు ముద్దు**






**ఎమ్మిగనూర్ డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**

ఎమ్మిగనూర్ ఎస్ ఎన్ ఎస్ స్కూల్ హెచ్ఎం శోభ గారు మాట్లాడుతూ బాల్ వివాహ ముక్త్ భారత్ నిర్వహించడం జరిగింది ఉన్నత స్థాయిలో నిలవాలే అంటే బాల్య వివాహం వద్దు నేటి బాలలే రేపటి పౌరులు ఏదైనా సాధించాలి అంటే ఈ వయసులోనే సాధించాలి పెళ్లి తర్వాత ఏది సాధించాలన్న మీ చేతుల్లో ఏమి ఉండదు . ఏమి చేయాలన్న భర్త పర్మిషన్ అత్తమామల అనుమతి ఉండాలి కాబట్టి మీ బంగారు భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది ఐ సి డి ఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి గారు మాట్లాడుతూ గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి వివరించారు అలాగే మీరు ప్రేమించవలసింది తల్లిదండ్రులను అలాగే పుస్తకాలను ప్రేమించండి అంతేకానీ ఎవరో ముక్కు మొఖం తెలియని ఒక అబ్బాయి ఏదో ఆశ చూపించి మిమ్మలను అట్రాక్ట్ చేసే వారి వలలో వేసుకుంటాడు ఆ విధంగా మీరు వారి వలలో పడ్డారు అని తెలుసుకునే లోపు మీ జీవితం సగం నాశనం అయి ఉంటుంది తిరిగి నాన్న నేను మోసపోయాను నన్ను క్షమించండి నాన్న అనే పొజిషన్ కి వస్తారు కాబట్టి మీరు ఎవరి వల్లలో పడకండి డి సి పి యు సిబ్బంది శ్వేత కీర్తి గారు మాట్లాడుతూ మీకు ఎవరైనా ఇబ్బంది కలిగించిన వెంటనే పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 112 గల నెంబర్ కు కంప్లైంట్ ఇవ్వగలరు వెంటనే వారు వచ్చి మిమ్మలను కాపాడుతాము అలాగే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గల నెంబర్ కు కంప్లైంట్ ఇవ్వగలరు అని అన్నారు కోనేరు స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మౌనిక మాట్లాడుతూ బాల్ వివాహ్ ముత్తు భారత్ క్యాంపెన్లో భాగంగా బాల్య వివాహాలు చేయకూడదు అలా చేసినచో అమ్మాయి అబ్బాయి వారి తల్లిదండ్రులు బంధువులు పెళ్లి నిర్వహణ మద్దతుదారులు అందరూ శిక్షింపబడతారు దీనికి గాను రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమాణం ఉంటుంది చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గల నెంబర్ కు కాల్ చేసి కంప్లైంట్ ఇచ్చినచో మీరు వారి భవిష్యత్తును కాపాడిన వారవుతారు కాబట్టి బాల బాలికలు వారికి ఉండే హక్కు చదువుకోవడం ఆటలు ఆడుకోవడం అమ్మాయికి 18 సంవత్సరములు మరియు అబ్బాయికి 21 సంవత్సరం వచ్చేంతవరకు వివాహం చేయకూడదు బాల్య వివాహాలు లేని భారతదేశముగా తీర్చిదిద్దాలని మనమందరము కలిసికట్టుగా కృషి చేద్దాము అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రిన్సిపాల్ శోభా అలాగే ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, సుచిత్ర, డి సి పి యు సిబ్బంది గీతా వాణి, శ్వేత కీర్తి జి ఎం ఎస్ కె హేమలత, అలాగే కోనేరు స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మౌనిక, ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కార్మికులను తొలగించడాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

**ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సురేష్ డిమాండ్ కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు అహంకారానికి పరాకాష్ట : పద్మావతి ఆత్మహత్య ప్రయత్నం**

**కార్మికులు ఆగ్రహంతో దాడికి ప్రయత్నించడంతో పారిపోయిన ఏజెన్సీ సూపర్వైజర్లు,సాయి తేజ రెడ్డి, హరికుమార్ -ప్రధాన కార్యదర్శి బి. సురేష్**





**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో శనివారం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి నందు పనిచేయుచున్న 22 మంది సూపర్వైజర్లుకు డిగ్రీ సర్టిఫికెట్ లేదని , 35 మంది పారిశుధ్య కార్మికులకు 50 సంవత్సరాలు నిండినాయని వీరిని విధుల నుండి తొలగించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ జీవో, పద్మావతి మేనేజ్మెంట్ పారిశుద్ధ ఏజెన్సీ వారు కుదుర్చుకున్న ఎం ఓ యు ఒప్పందంతో కార్మికులను తొలగిస్తున్నామని ఏజెన్సీ తెలియజేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ కార్మికులు గత 38 రోజులుగా రిలే నిరాహార దీక్షలను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ముందు కొనసాగించారు. శుక్రవారం సాయంకాల%శీ% పారిశుద్ధ్య కార్మికురాలు పద్మావతిని మేనేజ్మెంట్ సూపర్వైజర్లు అవహేళనగా నీవు చచ్చిపోయినా నీకు పని ఇవ్వమని బెదిరించే ధోరణితో మాట్లాడారు. ఈ విషయం విన్న ఆమె భరించలేక ఆసుపత్రి బిల్డింగ్ పై నుండి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించడంతో కార్మికులు వెళ్లి ఆమె ఆత్మహత్య చేసుకునే ప్రయత్నాన్ని అడ్డుకున్నారు.

దీనితో కార్మికులందరూ శుక్రవారం విధులను బహిష్కరించి ఆస్పత్రి కాంపౌండ్ లో ప్రభుత్వానికి, కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడుకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం తర్వాత సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర , ఏటీఎం నాగరాజు, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ జిల్లా అధ్యక్షులు ఏసురత్నం , ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సాకే హరి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కార్మికుల హక్కులు సౌకర్యాల కోసం కాకుండా పెట్టుబడిదారులకు బహుళ జాతి కంపెనీలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ కార్మికులకు తీవ్ర ద్రోహం చేస్తున్నది వారు పేర్కొన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా జీవోలు తెస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆర్థిక వనరులు కల్పించే విధంగా నిర్ణయాలు తీసుకుంటూ ఉండడంతో కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తూ వారి కుటుంబాలను వీధిపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల విషయాలను తెలుసుకోవడానికి దీక్ష శిబిరం దగ్గరికి వచ్చిన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుబ్రమణ్యం కార్మికుల సమస్యలను వింటున్నప్పుడు ఏజెన్సీ సూపర్వైజర్లు సాయి తేజ రెడ్డి, హరి కుమారు రావడంతో కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడానికి వీరే కారకులని ఆగ్రహంతో వారి మీద దాడి చేయడానికి ప్రయత్నించడంతో వారు పారిపోయారు. అనంతరం ఆసుపత్రి వద్దకు అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ వేరే పని మీద రావడంతో వారు ఆ పని చూసుకున్న తర్వాత కార్మికుల దగ్గరికి వచ్చి కార్మికుల సమస్యలను తెలుసుకొని జిల్లా కలెక్టర్ , వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకొని వెళ్లి కార్మికుల సమస్యను పరిష్కరిస్తానని, అలాగే మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అయినా నాయకులు మాట్లాడుతూ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తూ వారికి అండగా నిలబడతామని తెలియజేశారు. ఐఎఫ్టియు నగర అధ్యక్షులు దావీద్ జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్ శెట్టి, మహేష్ లింగమయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కూటమి పాలనలో దేవాలయాలకు పూర్వ వైభవం

## 1058 ఆలయాల పునర్నిర్మాణానికి రూ.846 కోట్లు - కర్నూలులో రూ.4.25 కోట్ల దేవాదాయ శాఖ జోన్ కార్యాలయం ప్రారంభం





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 13)**
అభివృద్ధి, సంక్షేమం, పారిశ్రామికం, ఆధ్యాత్మిక రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. కర్నూలు నగరంలో రూ.4.25 కోట్ల వ్యయంతో నిర్మించిన దేవాదాయ శాఖ కర్నూలు జోన్ పరిపాలనా కార్యాలయ భవన సముదాయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం %ఒ% ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విజయవాడ గొల్లపూడిలో ఉన్న దేవాదాయ శాఖ హెడ్ ఆఫీస్ తరహాలోనే రాయలసీమకు కర్నూలులో ఆధ్యాత్మిక పరిపాలనా భవనం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యాలయ సముదాయంలో డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, ఇంజనీరింగ్ తదితర విభాగాల కార్యాలయాలు ఉండి, కర్నూలు నుంచి కాణిపాకం వరకు పరిపాలనా సేవలు అందనున్నాయని తెలిపారు. ఆలయాల్లో పూజా కైంకర్యాలు, ఉత్సవాలు ఆగమ శాస్త్రం ప్రకారం పూజారులు, వేద పండితుల నిర్ణయాల మేరకే జరుగుతాయని స్పష్టం చేశారు.

ఎన్నికల హామీల్లో భాగంగా దేవాదాయ శాఖలో 98 శాతం హామీలు నెరవేర్చామని, 2372 మంది అర్చకులకు నెలకు రూ.15 వేల కనీస వేతనం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. 599 మంది వేద పండితులకు నెలకు రూ.3 వేల సంభావన, ఆలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేల చొప్పున వేతనం ఇస్తున్నామని చెప్పారు. ట్రస్ట్ బోర్డుల పాలకవర్గాల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు చట్టం తీసుకొచ్చామని వివరించారు.రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలను టూరిజం సర్క్యూట్‌లో చేర్చి టెంపుల్ టూరిజాన్ని విస్తరిస్తున్నామని, దేవాదాయ ఆస్తులు, ఆలయ భూముల పరిరక్షణకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. 21 ఆలయాల్లో ప్రతిరోజూ, 74 ఆలయాల్లో వారానికి ఒకటి లేదా రెండు రోజులు అన్నప్రసాద వితరణ జరుగుతోందని చెప్పారు. 20 ఆలయాల్లో 3700 గోవులను సంరక్షిస్తూ, మూడు వేద పాఠశాలలు, ఏడు ఆగమ పాఠశాలల్లో 400 మంది విద్యార్థులకు వేద విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు.పురాతన ఆలయాల పునర్నిర్మాణానికి రాష్ట్రవ్యాప్తంగా 1058 ఆలయాలకు రూ.846 కోట్లు మంజూరు చేశామని, ఒకటి%-%రెండు సంవత్సరాల్లో అన్ని పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించామని మంత్రి తెలిపారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో ఆలయాల పునర్నిర్మాణం, ధూపదీప నైవేద్యాల కోసం వందల కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు వివరించారు.





### పుష్కరాల ఏర్పాట్లు

2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు, 2028లో కృష్ణా పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తెలిపారు. గతంలో జరిగినట్లే ఈసారి కూడా పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

# వైభవంగా మాజీ ప్రధాని వాజ్ పేయి విగ్రహావిష్కరణ.

## విశిష్ట అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్.


### ముఖ్య అతిథులుగా మంత్రులు సత్యకుమార్ బీసీ జనార్దన్ రెడ్డి ఎన్ఎండి ఫరూక్.

### బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో భారీగా బైక్ ర్యాలీ. వేదమంత్రోచ్చారణలతో వైభవంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం.





**నంద్యాల డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
ప్రపంచదేశాలకు దీటుగా భారతదేశం అభివృద్ధికి పాటుపడి చరిత్రలో మరచిపోలేని నాయకులు భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి అని వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు.అటల్ బిహారీ వాజపేయి శతజయంతి నీ పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ల్లో ఆయన విగ్రహ ప్రతిష్ఠ నంద్యాలలో ఏర్పాటు చేస్తున్న సందర్భంగా నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి. ఎన్ మాధవ్ నేతృత్వంలో చేపట్టిన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు బిసి జనార్ధన్ రెడ్డి, ఎన్.ఎం.డి.ఫరూక్,సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్ఠ అనంతరం బహిరంగ సభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి చరిత్రలో మరచిపోలేని నాయకులన్నారు.సిద్ధాంతాలు,విలువలతో రాజకీయం చేసిన మహనీయుడన్నారు.ప్రపంచదేశాలకు దీటుగా భారత దేశం అభివృద్ధి చెందాలని ఆ దిశగా కృషిచేశారన్నారు.సంక్షేమం,అభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు.రహదారులు, ఐటి, పారిశ్రామిక,విద్యా,వైద్యం,ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించి మార్గదర్శకుడయ్యారన్నారు. వాజపేయి పాలనలో ప్రతిపాదించిన సుపరిపాలన,జాతీయ ఐక్యత,సమగ్ర అభివృద్ధి విధానాలు దేశానికి కొత్త దిశ చూపించాయన్నారు.దేశం ముందుకు ఎలా వెళ్లాలి అని దూరదృష్టిని నిర్దేశించారన్నారు.వాజపేయి ఆశయాలను ప్రధాని నరేంద్ర మోదీ కొనసాగిస్తూ పథకాలను మరింత విస్తరింపజేస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం 11 ఏళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం,అభివృద్ధితో 25 మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారన్నారు.వాజపేయి,మోదీ నాయకత్వాలు అందించిన అభివృద్ధితో ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్త లో 10 వ స్థానంలో ఉన్న భారతదేశం 4 వ స్థానంకు చేరే విధంగా చేశారన్నారు.సాధారణ కుటుంబంలో జన్మించి సిద్ధాంతాలు ,విలువలతో కూడిన రాజకీయాలు చేశారన్నారు.10 సార్లు లోక సభ,2 సార్లు రాజ్యసభకు ఎన్నికైె హుందాగా రాజకీయాలు చేశారన్నారు.విద్యార్థి దశ నుంచే రాజకీయాలు చేసి 70 ఏళ్ల వరకు రాజకీయాల్లో ప్రజాసేవ చేశారన్నారు.దేశంలోని రైతులకు,వ్యవసాయం,శాంతి భద్రతలు,అక్కా చెల్లెళ్ల బాగోగులు,నిరుద్యోగ సమస్య పై నిరంతర శ్రామికుడిగా పనిచేశారన్నారు.దేశంలో 12 సార్లు లోక సభ,రాజ్య సభ తో పాటు మూడు సార్లు ప్రధానిగా చేసి మచ్చలేని నాయకుడుగా రాజకీయాల్లో పేరు తెచ్చుకున్నారన్నారు.నమ్ముకున్న సిద్ధాంతాలకు రాజి పడకుండా,ప్రతి పక్షాలను మాటల అంకుశంతో పొడుస్తూ అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్న నాయకుడు అన్నారు.ప్రపంచదేశాల అజమాయిషీ తల వంచక వారి తోక కత్తెరించడంలో ఆయనకు ఆయనే సాటి అని నిరూపించుకున్నారన్నారు.దేశ ప్రయోజనాలకోసం నేను కూలిపోతాను కానీ తల వాంఛను అని అమెరికాకు హెచ్చరికలు చేశారన్నారు.కళాత్మక భావాలు ఉన్నవారు కావడంతో అపజయాన్ని ఒప్పుకోను,కాలం గీసిన గీతను చెరిపేసే విధంగా ప్రణాళికలు రూపొందించారు.రైతులు పండించిన పంటలు తీసుకొని పోవడానికి దారిన రోడ్డు మార్గాలు లేకపోవడంతో దేశ వ్యాప్తంగా గ్రామీణ రోడ్ల ను 60 వేల కోట్లతో అభివృద్ధి చేశారన్నారు.పనికి ఆహార పథకం కింద వ్యవసాయ కూలీలకు కనీస వేతనం కింద అప్పట్లోనే 70 నుంచి 80 వేలకోట్లు విడుదలచేశారని గుర్తుచేశారు.వాజపేయి అనుసరించిన విధానాలను మోదీ హయంలో 86 వేల కోట్లు విడుదల చేశారన్నారు.రైతులకు పంట భీమా పథకాన్ని ఏర్పాటు చేసి లక్షా,75 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారన్నారు.దేశంలో ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించేవిడంగా కళాశాలలు, యూనివర్సిటీ లు, ఐ ఐ టి నూతన విద్యా విధానాన్ని అమలులోకి తీసుకొని రావడంతో ఎందరో విద్యావంతులు అయ్యారన్నారు.సంపద సృష్టించడం డబ్బు ప్రామాణికం కాదని అభివృద్ధితోవాంపద సృష్టించవచ్చని నిరూపించారన్నారు.దేశ వ్యాప్తంగా 58 వేల కోట్లతో హైవే లు 111 లక్షల కోట్లతో మౌలికసదుపాయాలు కల్పించారన్నారు.మోదీ ఆశయాలకు అనుగుణంగా కూటమి పాలనలో ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు,ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 65 వేల కోట్లతో అభివృద్ధి శ్రీకారం చుట్టారన్నారు.అమరావతి,బెంగళూరు హైవే నిర్మాణం సాగుతుందన్నారు.ల్యాండ్ లైన్ సేవల నుంచి సెల్ ఫోన్ సేవలకు అంకురార్పణ చేశారన్నారు.స్వచ్ఛ భారత్ తో దేశం వికసిత్ భారత్ తో పాటు వికసిత్ ఆంధ్రప్రదేశ్ గా మారాలన్నారు.మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ నుంచే ప్రారంభించడం గర్వకారణం అన్నారు.మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి దూరదృష్టితో హైవే లు ఏర్పాటుచేయడంతో దేశం రూపురేఖలు మారిపోయాయన్నారు.కూటమి ప్రభుత్వానికి, బీజేపీ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందించడం వల్ల రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు.రవాణా వ్యవస్త దారుణంగా ఉండేదని హైవే ల నిర్మాణంతో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.ప్రపంచదేశాలకు బయటపడకుండా ధైర్యంగా నిలబడ్డారని కొనియాడారు.ప్రజలు,ప్రతిపక్షాలు మెచ్చుకునే నాయకుడు అని అన్నారు.నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ బిజెపి పార్టీ నాయకులకు రాయలసీమ అంటే ప్రాణమన్నారు.రాయలసీమ నుంచే అన్ని కార్యక్రమాలు మొదలు కావడం సంతోషం అన్నారు.మహా నాయకులు ప్రపంచంలో వెలుగులోకి తీసుకొని రావాలని ,నేటి యువతకు తెలిసే విధంగా బిజెపి,కూటమి ప్రభుత్వం ఆలోచించి రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాల్లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తున్నారన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ వచ్చిన తర్వాత ప్రతి కార్య కర్తకు న్యాయం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాలు ఆశిస్తున్న విధంగా సముచిత స్థానం అందిస్తున్నారని అన్నారు.కూటమి నాయకులం అందరం కలసి కట్టుగా రాష్ట్ర అభివృద్ధికి పాటు పడతామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని బిజెపి,జన సేన,తెలుగు దేశం నాయకులు హాజరయ్యారు.





printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## రాయికల్ మండల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో

# యువత ఓట్లు కీలకము!!










**రాయికల్ పట్టణం డిసెంబర్ 13,( రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో నిన్న ఐదు గంటల నుండి ప్రచారం ముగిసింది ఇక ఇంటింటి ప్రచారం మొదలవుతుంది ప్రతి గడపకు పోయి అభ్యర్థి ఓటు వేయమని ప్రాధేయపడి ఓటు కొరకు చేతులు జోడించేది!! ఈ రెండు రోజులు మా ఈ ఎన్నికల్లో సర్పంచులుగా ఎన్నుకునే విధంగా యువత ఓట్ల కీలకం కానున్నాయి
కానీ ఈ ఎన్నికల్లో పార్టీలు కాకుండా వర్గాలుగా ఏర్పడినా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ భోగ శ్రావణి వర్గాల మధ్యనే పోటీ ఉంది గతంలో మాదిరిగా ఎమ్మెల్యే కానీ మాజీ మంత్రి జీవన్ రెడ్డి కానీ ప్రచారంలో పాల్గొనకుండా వారి అభ్యర్థులకు ఫోన్ ద్వారా సంభాషిస్తున్నాడు ఫోను ద్వారా ఆదేశాలిస్తున్నారు ఖచ్చితంగా గెలవాలని మన వర్గానికి ఎక్కువ సర్పంచులుగా రావాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వారి వారి వర్గాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నారు
ముఖ్యంగా బీజేపీ పక్షాన జగిత్యాల నియోజకవర్గంలో ఓడిపోయిన బిజెపి భోగ శ్రావణి ముమ్మరంగా రాయికల్ మండలంలో ప్రచారం చేసారు అ పార్టీకి సరియైన నాయకులు లేరు కార్యకర్తలు మండలములో యూవత బిజెపి కి చాలా వున్నారు నాయకత్వలోపము కొట్టొచ్చినట్టు కనపడుతుంది బిజెపి కి కొన్ని వార్డు మెంబర్స్ 1లేక 2 సీట్లు సర్పంచ్లు గా గెలువవచ్చు! మండలంలొ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గాల మధ్య హొరాహొరి పోరు జరగనుంది మండలంలో 32 గ్రామ పంచాయతీలు ఉండగా ఈ%శీ%దులో రెండు వర్గాల మధ్యనే పోరు ఉంటుంది కాని మండలము 3 రోజుల ముందు నుండే విందులు మద్యము ఎరులై పరుతు%శీ%ది ఇక ఎన్నికలలో ఓటుకు 500 నుండీ 4000 వరకు ఇచ్చేతందుకు అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారు ఎలానైనా గెలవాలని పట్టుదలకుతో అభ్యర్థులు ఉన్నారు చికెన్ సెంటర్లకు దాభాలకు బలే గిరాకి ఉంది మద్యము దుకాణలా వద్ద బారులు తిరుతున్నారు పోస్టల్ బ్యాలెట్ కొరకు మండలంలోని ప్రభుత్వ అధికారులకు ఓటుకు ఇంతా అని అభ్యర్థులు ఫోన్ పేల ద్వారా డబ్బులు చెల్లిస్తూ వారి పక్షాన ఓటు వేయామ%శీ%టున్నారు దీనికి రాయికల్ మండల ప్రజా పరిషత్ లో ఒక పోలింగ్ బూతును కూడా ఏర్పాటు చేశారు ఇక బిఅర్ స్ పార్టీ మాత్రం సర్పంచ్ ఎన్నికలలో గ్రామాలలొ "చలనములేకా ఛాతికిలాపడి"పోయింది బలమైన క్యాడర్ ఉండి సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మండలంలో కనబడలేదు వారికి మండలంలో సరైన నాయకులు లేక బిఆర్ఎస్ పార్టీ చివరి స్థానంలో ఉంది

## ఎన్నికల అధికారి గారూ ..
## ఈ ప్రాంతాలపై గట్టి నిఘా పెట్టండి




**అందోల్ ప్రతినిధి డిసెంబర్ 13( రిపబ్లిక్ న్యూస్**
ఆందోల్ మండలం చింతకుంట, మాసాన్ పల్లి, నేరడి గుంట గ్రామాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి.పోలీసులు జిల్లా ఎన్నికల అధికారి ఈ గ్రామపంచాయతీలో ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఉందని గ్రామపంచాయతీ ప్రజలు కోరుతున్న పరిస్థితి నెలకొంది అంటే దీనిపై జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎంతైనా ప్రత్యేక చూపాల్సిన అవసరం ఉంది..గ్రామపంచాయతీ ఎన్నికల సమర పోరు రెండో విడతలో భాగంగా ఆదివారం జరగనున్న ఎన్నికలలో ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని ఆందోల్ మండల పరిధిలోని చింతకుంట, మాసాన్ పల్లి, నేరేడిగుంట, సంగుపేట, ఆల్మాయిపేట , డాకూర్, రంసాన్ పల్లి .. ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలో ముది మాణిక్యం, పెద్దారెడ్డిపేట, మిన్పూర్, కొర్పోల్, చౌటకూర్ గ్రామ పంచాయతీ లలో ఓరాహొరి పోరు నడుస్తుండడంతో ఇక్కడ ఆయా రాజకీయ పార్టీల మధ్య వాగ్వాదాలు, ఉద్రిక్తత దారి తీసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి అని పలు పార్టీల అభ్యర్థులే చెబుతున్న వైనం.! ఇక పోతే మిగతా గ్రామపంచాయతీలు ఏ విధంగా ఉండబోతున్నాయో.. ఎన్నికల అధికారులు పోలీసులు చూసుకోవాల్సిన బాధ్యత ఉందని వాళ్ళు వక్తలు అంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఈ రెండో విడత ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో కొనసాగాలని, జిల్లా ఎన్నికల అధికారి గట్టి బందోబస్తు ఇవ్వాలని ఎలాంటి గొడవలకు దారి తీయకుండా ప్రశాంతంగా ఎన్నికలు కొనసాగేలా చూడాలని ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు కోరుతున్నారు. ఏదేమైనా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రత్యేక చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## జీవితం శాశ్వతం కాదు..
# అనుకున్నది సాధించు

### ఇ. శివ రాకేష్ విద్యార్థి మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల

**తాండూరు డిసెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
జీవితంలో మానవుడు చేయవలసిన విధానాలపై మహాత్మ జ్యోతిరావు పూలే బాలల పాఠశాల 10వ తరగతి విద్యార్థి రాసిన వ్యాసం ఇప్పుడు అందర్నీ ఆకట్టుకుంటుంది. తాండూర్ మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల 10వ తరగతి విద్యార్థి శివ రాకేష్ మానవ జీవితంలో చూయించుకోవలసిన విధివిధానాలపై వాసం రాశాడు. రాసిన దానిలో.....

మానవ నవ జీవితంఓ మానవ
గమ్యం చేరుకుంటానని ఆశలో ఉండకు
గమ్యమనే ఆశే లేకుండా పోతుంది
అదే గమ్యం కోసం కష్ట పడితే గమ్యమే నిన్ను ఇష్టపడుతుంది.
నీవు ఏమి తెలియని ఎర్రివాడవనుకో
అప్పుడే అన్ని తెల్సుకోవాలను కుంటావు కానీ
అన్ని తెలుసు అని మురిసిపోతే ఏమి
తేలియక సతమతమావుతావు. అందరిలా
ఉండాలనుకోవడం అమ్మాయకత్వం
దీనిలో ఏముంది నీ జీవిత ప్రత్యేకం . కానీ
అందరకి ఆదర్శంగుండడంటుంది. మహాత్యం .
దీంతో అవుతుంది నీ జన్మ సార్థకం.
ఓ మానవా ! మానవా నీ పిరికితనం ఇక మారి
నీలో నింపుకో
దైర్యత్యం ఈ దైర్వత్వానికి జోడించు



సహ్యమగుణం దీంతో అవుతుంది నీ జీవనం
సుఖమయం ..
నిన్ను ఓదన్న వ్యారని ఆశ్రయించకు ,
ఆశ్రయించి అందరీ ముందు చులకనై పోకు
కాని నిన్ను నమ్మిన వారిని మర్చిపోకు అట్లంటి
వారిని జీవితంలో వదులుకోకు,
మనిషి జీవితం శాశ్వతం కాదు, జీవితంలో
సాధించిన మంచే శాశ్వతం, మానవ మన
జీవితం కరిగపోయే మంచు అందుకే ఉన్న
దాంట్లో నలుగురిక పంచు.....

**- నీంటి శివ రాకేష్ 10వ తరగతి.**

# మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి సవాల్ !!

### బిఆర్ఎస్ 70 గ్రామ సర్పంచులు చుయిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా -వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారసింగ్

### బిఆర్ఎస్ సర్పంచ్ ఎన్నికల గెలుపు పై తప్పు మాటలు -అబద్ధాలు.. దౌర్జన్యాలు చేసింది మీరే -మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా డిసెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ 70 సీట్లు గెలిచాయి అని రుజువు చేస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారసింగ్ తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కి సవాల్ విసిరారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ తాండూరు నియోజకవర్గం లో అత్యధిక స్థానాలు వచ్చాయని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్ కు కౌంటర్ గా శనివారం తాండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారాసింగ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.
ధారాసింగ్ మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన చూసి గ్రామపంచాయతీ ఎన్నికలలో అత్యధికంగా 91 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు . కొన్ని గ్రామపంచాయతీలలో రెబల్ అభ్యర్థులు ఉండడం వల్ల తాము ప్రచారానికి వెళ్లలేమని అక్కడ కూడా మా అభ్యర్థుల గెలిచారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి 70 స్థానాలలో గ్రామపంచాయతీలు బిఆర్ఎస్ పార్టీ గెలిచాయని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. 70 స్థానాలు గెలిచి





ఉంటే ఆ గ్రామ సర్పంచులతో తాండూర్లో ఏ ప్రాంతానికి వచ్చి నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని పైలెట్ రోహిత్ రెడ్డికి సవాల్ విసిరారు. అలాగే ఒక్క జడ్పిటిసి స్థానాలు కూడా గెలవలేరని హెచ్చరించారు. తాండూర్ లో జరుగుతున్న ప్రస్తుత అభివ ృద్ధి చూసి ఓర్వలేకనే రానున్న ఎన్నికలలో తమ ఉనికి పోతుందని ఇలాంటి అబద్ధపు వాక్యాలు చేస్తున్నారని అన్నారు. తాండూర్ హైదరాబాదు రోడ్లు గ్రామాలలో జరుగుతున్న రోడ్లు గత పది సంవత్సరాలలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదని ఇప్పుడు ఆ పనులు ప్రారంభం జరుగుతున్నాయని అన్నారు. ఇకనైనా సంస్కారంతో మాట్లాడాలని హెచ్చరించారు.

**100% అబద్ధాలాడే మాజీ ఎమ్మెల్యే**
నూటికి నూరు శాతం తాండూర్ మాజీ ఎమ్మెల్యే అబద్ధాలు ఆడుతారని తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి అన్నారు. సర్పంచ్ అభ్యర్థులు గెలిచారని అబద్ధపు వాక్యాలు చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులు దొరక కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థులకు మద్దతు ఇచ్చారని అన్నారు. మనోహర్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తే తగదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోమాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు జన్నె నాగప్ప, నాయకులు అప్పూ(నయూం), లొంక నర్సింలు మార్కెట్ కమిటి డైరెక్టర్ జర్నప్ప. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుపాకుల అనిల్ తదితరులు ఉన్నారు.

## సెల్ టవర్ ఎక్కి సర్పంచ్ అభ్యర్థి నిరసన

**ఖమ్మం,డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్) :** తొలి విడత పల్లె పోరులో లెక్క తేలింది. గ్రామాల్లో హైఓల్టేజ్ క్రియేట్ చేసిన పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు మెజారిటీ గ్రామాల్లో విజయకేతనం ఎగురవేశారు. గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యుల అనుచరులు గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. అయితే ఖమ్మం జిల్లాలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి భర్త ఓటమి జీరి?ంచుకోలేక పోతున్నాడు. ఊరి కోసం ఏ పని ఉన్నా చేశాను.. ఆపద వస్తే ముందు ఉన్నాను. ఎంతో ఖర్చు చేశాను.. చివరకు సర్పంచ్ ఎన్నికల్లో ఓడించారు.. న్యాయం చేయాలంటూ సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. కొన్ని గంటల పాటు హైడ్రామా.. ఉత్కంఠ మధ్య



చివరకు ఆందోళన విరమించాడు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం హర్యా తండాలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా మాలోత్ రంగా భార్య పోటీ చేసింది. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బానోత్ స్వాతి గెలుపొందింది. అయితే తాను గ్రామంలో సేవ చేస్తున్నా.. డబ్బులు ఖర్చు పెట్టినా గెలవలేదనీ, రిగ్గింగ్, అక్రమాలు చేసి తనను ఓడించారని.. న్యాయం చేయాలని కోరుతూ రంగా గ్రామంలో ఉన్న సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. దాదాపు ఆరు గంటల పాటు టవర్‌పైనే ఉండటంతో పోలీసులు, ఫైర్ సిబ్బందితో చేరుకుని మాట్లాడే ప్రయత్నం చేసినా ససేమేరా అన్నాడు. చివరకు విచారణ జరిపేందుకు ఎమ్మార్వో హామీతో ఆందోళన విరమించిన రంగా సెల్ టవర్ దిగి వచ్చాడు. దీంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. గతంలోనూ ల్యాండ్ విషయంలో ఇలాగే సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడని స్థానికులు అంటున్నారు. న్యాయం చేయకపోతే మళ్ళీ సెల్ టవర్ ఎక్కుతానని మాలోత్ రంగా హెచ్చరించాడు.

## 230 పడకల ఆసుపత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
# 200 కోట్లు మంజూరిపై హర్షం

### -జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**రాయికల్ పట్టణం డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల లో అతి పురాతనమైన మున్సిపాలిటీ జగిత్యాల బల్దియా1978, 88 వరకు జగిత్యాల ఎంతో సుభిక్షంగా ఉంది. రాజకీయాల్లోకి నేను వచ్చిన తర్వాత అప్పటి సీఎం ను కోరడంతో జగిత్యాల కు మెడికల్ కాలేజీ మంజూరు చేశారురాష్ట్రం లో ఆరు మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే జగిత్యాల పేరు ఉండేందుకు క ృషి చేశారాష్ట్రములో మొదటి అనుమతి జగిత్యాల మెడికల్ కళాశాలకు వచ్చిందినాకున్న అనుభవం తో హెల్త్ సెక్రటరీ తో మాట్లాడి వసతులు,బోధన సిబ్బంది నీ విద్యార్తుల మేలు కోసం కల్పించానుమెడికల్ కాలేజీ ఆస్పత్రి సంపూర?ంగా కావాలంటే రూ. 500 కోట్లు కావాలి..కాలేజీ బిల్డింగ్ కోసం రూ. 119 కోట్ల తో పనులు మొదలు పెట్టాం.
2023 వరకు రూ. 60 కోట్ల తో కాంట్రాక్టర్ పనులు చేస్తే అప్పటి ప్రభుత్వం రూ. 14.70 కోట్ల నిధులు మాత్రమే వచ్చాయినిధులు మంజూరు లేక ఇబ్బందులు అయ్యాయి..
కాంట్రాక్టర్ పనులు విడిచి పారిపోయే పరిస్థితి వచ్చింది
అభివ ృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తే మెడికల్ కాలేజీ పూర్తి అయిన పనుల కోసం రూ. 40 కోట్లు మంజూరు చేశారుమెడికల్ కళాశాల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి అన్నారు
మెడికల్ స్టూడెంట్స్ ఫైనల్ ఇయర్ కు వచ్చే లోపు హాస్పిటల్ పూర్తి కావాలి230 పడకల నూతన హాస్పిటల్



నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 200 కోట్లు మంజూరు చేయడం హర్షణీయంకోరుట్ల లో ఉన్న ఆస్పత్రుల్లో వసతులు లేక జగిత్యాల ఆస్పత్రికి వస్తున్నారుకోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ముందు 30 పడకల ఆస్పత్రి బాగు చేసుకోవాలి రోగులకు వసతులు కల్పించాలి కోరుట్ల లో ముందు 100 పడకల ఆస్పత్రి తీసుకురా..
మెట్ పల్లి ఆస్పత్రి మరమ్మత్తులు చేపట్టు అని అన్నారు
కల్వకుంట్ల సంజయ్ తో కాకపోతే నా దగ్గరకు రా,ముఖ్యమంత్రి,జిల్లా మంత్రి తో, ప్రభుత్వంతో మాట్లాడి అభివ ృద్ధి కి నిధులు ఇప్పిస్తాను అని సంజయ్ అన్నారు
కోరుట్ల పేషెంట్లు జగిత్యాల ఆస్పత్రులకు వస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చుజగిత్యాల నియోజకవర్గంలో 14 పల్లె దవాఖాన ఏర్పాటు చేయటం జరిగింది అని అన్నారురోల్లవాగుకు గేట్లు పేట్టాలంటే 52 వేల చెట్లు నాటాలి.. కేంద్ర ప్రభుత్వ అనుమతులు కూడా రావాల్సి ఉంది.ఇప్పుడు గేట్లు బిగిస్తే అడవి మునిగిపోతుంది
రాజకీయాలు పక్కన పెట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పని చేస్తున్న పేద ప్రజలకు సంక్షేమ అభివ ృద్ధి కోసం ప్రభుత్వం తో కలిసి పనిచేస్తున్నాను
మాజీ జెడ్పీ చైర్మన్ జిల్లా పరిషత్ నిధులతోజగిత్యాల మండలంలో ఎన్ని అభివ ృద్ధి పనులు చేశారో చెప్పాలి,సొంత గ్రామంలో ఎన్ని డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జరిగింది చెప్పాలితెలంగాణ రాష్ట్రంలో అత్యదిక నిధులు జగిత్యాల కు మంజూరు అయ్యాయి అని అన్నారు
జగిత్యాల అభివ్రుద్ధి ప్రజల కళ్లకు కట్టినట్లుగా కనబడుతుంది ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ గోలి శ్రీనివాస్ నాయకులు క్యాదసు నాగయ్యా చెట్పల్లి సుధాకర్ బద్దం జగన్ మోహన్ రెడ్డి కుసరి అనిల్ పంబల రాము బోడ్ల జగదీష్ హెఫ్ ఇ ఎస్ చైర్మెన్ గుమ్ముల అంజయ్య దుమాల రాజ్ కుమార్ శరత్ రావు కోరే గంగమల్లు ప్రభత్ సింగ్ ఠాగూర్ కూతురు రాజేష్ క్యాదసు నవీన్ అహమ్మద్ రామకృష్ణ రెడ్డి జి.వేణు ఏనుగుల రాజు గట్టు రాజు ఈశ్వర్ గౌస్ జంగిలి శశి చిట్ల మనోహర్ రహీం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



## రేగుంట గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.

### ఆదర్శ గ్రామంగా నిలుపుత



**మల్లాపూర్ డిసెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో భారత రాష్ట్ర సమితి బలపరచిన అభ్యర్థి తిట్ల లహరి రాజేశ్ 800 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందరరేగా లహరి రాజేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన రేగుంట ప్రజలందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అలాగే కుల మతాలకు, పార్టీలకు అతీతంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. పాలకునిగా కాదు సేవకునిగా పని చేస్తానని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పునాదులని సేవాదళ్ ఆన్లైన్ ప్రారంభిస్తూ మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**రాయికల్ పట్టణం డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో సేవాదళ్ పాత్ర కీలకమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు జగిత్యాల ఇంద్రభవన్లో టీపీసీసీ సేవాదళ్ సెక్రెటరీ బోగోజి ముఖేష్ కన్నా ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాదళ్ ఆన్లైన్ సభ్యత కార్యక్రమాన్ని ఆయన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గజేంగి నందయ్యతో కలిసి ప్రారంభించారు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత సేవాదళ్ దేనని జీవన్ రెడ్డి పేర్కొన్నారు కార్యకర్తలే కాంగ్రెస్కు పునాదులని కార్యకర్తలను విస్మరించిన నాడు పార్టీ మనుగడకు ప్రమాదం అని అన్నారు

## తెలంగాణ ఎన్నికల విధుల అనంతరం సిబ్బంది రవాణా, భద్రత సమస్యలు పరిష్కరించాలి

### - రాష్ట్ర ఎన్నికల కమీషన్ కు టి.వై.ఎం.ఎస్.ఈ.యు రాష్ట్ర శాఖ వినతి...



**రాయికల్ పట్టణం డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
ప్రతి ఎన్నికల్లో ఉపాధ్యాయులు, ఎన్నికల సిబ్బంది అత్యంత బాధ్యతతో, నిబద్ధతతో ఎన్నికల విధులను నిర్వహిస్తున్నారని తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ అభిప్రాయపడింది
ఈ సందరరేగా రాష్ట్ర ఎన్నికల కమీషన్ కు సంఘ పక్షాన వినతిపత్రం సమర్పించినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారుఅలాగే ఎన్నికల విధులు ముగిశాక రాత్రి 12 గంటల వరకు రిసీవింగ్ సెంటర్ల లో సామాగ్రి అప్పగించి తమ నివాస ప్రాంతాలకు చేరుకోవడంలో రవాణా సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, మండల కేంద్రాల నుండి రాత్రి వేళల్లో బస్సు సర్వీసులు నిలిచిపోవడం వల్ల, ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు భద్రతాపరమైన ఆందోళనలకు గురవుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో మరుసటి రోజు పాఠశాలకు హాజరుకావడం ఆచరణలో కష్టంగా మారుతోందని, ఎన్నికల నిర్వహణలో క్రమశిక్షణ అవసరమేనని అంగీకరిస్తూనే, విధులు పూర్తైన తర్వాత సిబ్బంది భద్రంగా ఇళ్లకు చేరుకునే విషయంలో కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ చూపాలని మా సంఘం సానుకూలంగా విజ్ఞప్తి చేస్తోందిరాత్రి రవాణా ఏర్పాట్లు, మహిళా సిబ్బందికి భద్రత, అలాగే ఎన్నికల మరుసటి రోజు ఆన్ డ్యూటీ వంటి అంశాలపై స్పష్టమైన నిర?యాలు తీసుకుంటే సిబ్బంది మరింత సమర్థంగా విధులు నిర్వహించగలరని సంఘం అభిప్రాయాన్ని స్వామి యాదవ్ తెలిపారు.

## తెలంగాణ టెన్త్ పరీక్షలు నెలరోజుల షెడ్యూల్‌పై భిన్నాభిప్రాయాలు

### -విద్యార్థి సంఘాలు విద్యావేత్తల అరోపణలు



**రాయికల్ పట్టణం డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణలో టెన్త్ పరీక్షలకు నెలరోజుల షెడ్యూల్‌పై భిన్నాభిప్రాయాలు తెలంగాణలో పదో తరగతి వార్షిక పరీక్షలు 2026 మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నెలరోజుల పాటు జరగనున్నాయి. ఈ సుదీర్ఘ షెడ్యూల్‌పై విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు తల్లి తండ్రుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి విద్యార్థి సంఘాలు షెడ్యూల్ అశాస్త్రీయంగా ఉందని విద్యార్థులు ఒత్తిడికి గురవుతారని ప్రశ్నాపత్రాల భద్రత మూల్యాంకనంపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తూసవరించాలని డిమాండ్ చేస్తున్నారు ఎక్కువ గ్యాప్ విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని విద్యావేత్తలు అంటున్నారు

## జగిత్యాల జిల్లాలో రెండో విడత 134 సర్పంచులకు 945 వార్డ్ మెంబర్లకు ఎన్నికలు- సామాగ్రి పంపిణీ






**రాయికల్ పట్టణండిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాలో బాగాంగ జగిత్యాల్ అర్బన్,రూరల్,రాయికల్,సారంగాపూర్, బీర్పూర్,మల్యాల, కొడిమ్యాల్, మండలాల్లో 144 మంది సర్పంచులుగా 1276 వార్డుల స్థానాలకు పోటీ జరుగుతుంది
ఇందులో 10మంది సర్పంచులు 330 వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఒక వార్డుకు నామినేషన్ రాలేదు దీంతో 134 సర్పంచ్ స్థానాలకు521 మంది పోటీలో ఉండగా 945 వార్డు స్థానాలకు 2,624 మంది పోటీ పడుతున్నారు వీరి భవితవ్యం ఆదివారం సాయంత్రం నాలుగు గంటల వరకు వేచి చూద్దాం!!ఇదిలా ఉండగా ఆయా మండలాల్లో సర్పంచ్ ఎన్నికల్లో పోలీస్లు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా సామాగ్రిని ఆయా మండల కేంద్రాల నుండి పంపిణీ చేసారు

## గ్రామపంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువు

### మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు




**తాండూరు డిసెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కి అభ్యర్థులే దొరకలేరని , మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్లోళ్ల నర్సింలు మీడియాతో మాట్లాడుతూ...
తాండూర్ నియోజకవర్గంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ కి అభ్యర్థులు కరువు అయ్యారని అన్నారు. ముఖ్యంగా మండల ప్రధాన కేంద్రంలో ఉన్న గ్రామాలలో పోటీ చేసేందుకు అభ్యర్థులే లేక కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మద్దతు తెలపడం జరిగిందని అన్నారు. లేనిపోని అబద్ధపు మాటలు ఆడుతూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పై ఆరోపణలు చేస్తే తగదని హెచ్చరించారు. ఇకనైనా తాండూర్ అభివ ృద్ధి చేసే దిశగా ఆలోచించాలని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మీ సత్తా ఏమిటో ప్రజల ముందు చూయించుకోవాలని హెచ్చరించారు

# శనివారం సంతలో రోడ్లపై పెట్టే తోపుడు బండ్లవారిపై చర్యలు తీసుకోండి

### -రాయికల్ పట్టణ ప్రజలు మునిసిపల్ అధికారులకు విన్నపం

**రాయికల్ పట్టణం డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
రాయికాల్ పట్టణము లొ గత 55 సంవత్సరాల నుండి శనివారం సంత నడుస్తుంది పట్టణంలో ఐదు వేల జనాభా నుండి 25 వేల జనాభా వరకు పెరిగిన సంత మాత్రం రోడ్లపై పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు గతంలో రాయికల్ గ్రామంలొ వుండే సంతకు 50గ్రామాల ప్రజలు నిత్యఅవసరసర్కులు కొనేవారు కానీ ఈ విదంగా రోడ్ల మీద తోపుడు బండ్లు పెట్టటాడము వల్ల ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు జగిత్యాల మేడిపల్లి మెట్పల్లి కోరుట్ల పట్టణాల నుండి వస్త్ర వ్యాపారులు బట్టలు తీసుకొని శనివారం అంగడి అని రాయికల్ గ్రామానికి వస్తుండేవారు అయితే జనాభాకు తగినట్టు వసతులు లేక రోడ్లపై కాయ కూరలు పండ్లు తదితరు సామాన్లు తెచ్చి రాయికల్ శనివారం సంతలొ విక్రయిస్తారు అయితే అంగడి బజార్ నుండి మేకల ఆనంద్ హొల్సేల్ దుకాణం వరకు కాయగూరలు పండ్లు రోడ్లపై పెడుతు%శీ%టారు మునిసిపల్ అధికారులకు ఎంత చెప్పినా వారి ఆసమర్థత వలన కూరగాయలు రోడ్లపై పెట్టి సైకిల్ మోటార్లు కూడా లోపలికెళ్ళి వెళ్లకుండా రోడ్డంత బ్లాక్ చేస్తున్నారు రోడ్డుకు సంబంధించిన తెల్ల లైన్ దాటి రావద్దు అనే నిబంధన వున్నా వారు తోపుడు బండ్లు అలాగే రోడ్లపై పళ్ళు కాయగూరలు పెట్టి అమ్మడం రోడ్లపై నడవలేని స్థితిలో జనము సైకిల్ మోటార్లు కూడా నడవలేని స్థితిలో




ఉన్నాయి రోడ్డుకిరువైపులా నేషనల్ హైవే జాతీయ రహదారి నెంబర్ 61 రాయికల్ అంగడి బజార్ మధ్యలో నుండి రోడ్డు నిర్మించారు నేషనల్ హైవే రోడ్ అధికారులు 2 రెండు వైపులా తెల్ల కలర్ తో లైన్ వేశారు ఆ లైన్లను లెక్క చేయకుండా తోపుడు బండ్లవారు కబారస్థాన్ ముందర మురికి కాలువ దాటి పందిర్లు వెయ్యడము మళ్ళీ దుకాండ్లు పెట్టడముఎంత వరకు సమంజసం అని ప్రజలు విమర్శిస్తున్నారు ఆ లైన్ కు లోపలి ప్రక్కన కూర్చుండమని చెప్పడంతో వారు కూర్చున్న బయటకు మాత్రం తోపుడుబండ్ల యజమానులు మాత్రం నడి రోడ్డుపై పెట్టి అమ్మడంలో అంతర్యం ఏంటిది-? పూర్తి రోడ్డుపై సైకిల్ మోటార్ కానీ ఆటోలు కానీ నడవలేని స్థితిలో ఉన్నాయి గతంలో ఇట్టి శనివారం సంతలో అందే భూమన్న భార్య సైకిల్ మోటార్ గుద్దడంతో ఆమె చనిపోయింది ఇలా ఎన్నో సంఘటన జరిగినా మునిసిపల్ అధికారులు పోలీసు అధికారులు పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా రోడ్లపై పెట్టినా తోపుడు బండ్లను నియంత్రించి వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని మున్సిపాలిటీ అధికారులను పోలీసులను పట్టణ ప్రజలు కోరుతున్నారు అంగడిబజార్, ఇటిక్యాల బాయిపాస్ వద్ద, పోలీస్ బార్కెట్లను మునిసిపల్ వాళ్ళు పెడుతుంటారు కానీ ప్రయోజనం లేదు మున్సిపల్ కార్యాల సిబ్బంది వారికి మామూలు అందడంతో వారు వీరిపై తీసుకోవడం లేదు అని ప్రజలు అంటున్నారు ఈ విషయంలో ఇప్పటికైనా మునిసిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ తోపుడుబండ్ల పైన చర్యలు తీసుకోవాలని రాయికల్ పట్టణ ప్రజలు కోరుతున్నారు

## చాంద్రాయణగుట్టలో దారుణం

### బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య




**హైదరాబాద్,డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)** :హైదరాబాద్ నగరంలోని చాంద్రాయణగుట్టలో దారుణం చోటుచేసుకుంది. పక్కింటి పిల్లలతో తరచూ గొడవ పడుతున్నాడనే కోపంతో పదేళ్ల బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య చేశాడు. బాలుడి తలను రోడ్డుకేసి బాదడంతో తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల కథనం ప్రకారం.. చాంద్రాయణగుట్టకు చెందిన ఓ మహిళకు గతంలో వివాహమైంది. భర్తతో విభేదాల కారణంగా విడాకులు తీసుకుని, అదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తిని రెండో వివాహం చేసుకుంది. ఆమె మొదటి భర్త కుమారుడైన షేక్ మహ్మద్ అజహర్ (10) కూడా వారితోనే ఉంటున్నాడు. అయితే, అజహర్ తరచూ ఇరుగుపొరుగు పిల్లలతో గొడవ పడేవాడు. ఈ విషయమై స్థానికులు బాలుడి సవతి తండ్రిని నిలదీసేవారు. ఈ క్రమంలోనే ఈ నెల 7న తీవ్ర ఆగ్రహానికి గురైన నిందితుడు.. బాలుడి తలను పట్టుకుని రోడ్డుకేసి బలంగా కొట్టాడు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలైన అజహర్‌ను కుటుంబసభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు మ ృతి చెందాడు. సమాచారం అందుకున్న చాంద్రాయణగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడైన సవతి తండ్రిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు
.........

## భార్యను చంపి, వీడియో పెట్టి భర్త ఆత్మహత్య

### భూపాలపల్లిలో దారుణ ఘటన


జయశంకర్ భూపాలపల్లి,**డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)** : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గణపురం మండలం సీతారాంపురం గ్రామంలో భార్యను హతమార్చి భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన బాలాజీ రామాచారి (50) తన భార్య సంధ్య (42)ను తాడుతో ఉరి బిగించి హత్య చేశాడు. అనంతరం అతను కూడా ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు రామాచారి ఒక వీడియోను రికార్డు చేశాడు. తన భార్య, కూతురు వేధింపులు తట్టుకోలేకే ఈ దారుణానికి పాల్పడినట్లు వీడియోలో పేర్కొన్నాడు. ఆ వీడియోను తన ఫోన్‌లో స్టేటస్‌గా ఉంచినట్లు సమాచారం. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, రామాచారికి ఇది రెండో వివాహం. మొదటి భార్య మరణించడంతో సంధ్యను వివాహం చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మ ృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ నిరాకరణ

### ఇలాంటి వారికి గుణపాఠం నేర్పాల్సిందే

### ముంబై కేసులో సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
ముంబయిలో గతేడాది చోటుచేసుకున్న హిట్-అండ్-రన్ కేసు లో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరించింది. ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్-అండ్-రన్ కేసులో బైక్‌పై వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా,



జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన నేరానికి గానూ అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది.

గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు
మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళ్తున్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడికక్కడే మరణించగా.. ఆమె భర్త గాయపడ్డారు. అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబయి హైకోర్టులో పిటిషన్ వేయగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో అతడు సుప్రీంను ఆశ్రయించాడు.

# భారతీయ ఆత్మను ఆవిష్కరించాలి !

## పథకాలు, ఊళ్లు, పట్టణాలు, వీధుల పేర్లు అవసరాన్ని బట్టి మార్చడంలో తప్పలేదు.

**డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
పథకాలు, ఊళ్లు, పట్టణాలు, వీధుల పేర్లు అవసరాన్ని బట్టి మార్చడంలో తప్పులేదు. కొన్ని సందర్భాల్లో అవసరం కూడా. అయితే అవసరంలేని చోట కూడా మార్చడం సరికాదు. ఉపాధిహామీ పథకం పేరు ఇప్పుడు మారింది. దానిని పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చారు. దీనితో ఒరిగేదేమీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉండగా దానిని మార్చడంలో ఔచిత్యం కనిపించడం లేదు.దేవ విభజన, స్వాతంత్రా-యనాంతరం అనేక పథకాలు, కట్టడాలు, కాలేజీలు, ఎయిర్‌పోర్టులకు రెహ్ఉ, ఇందిర, రాజీవ్ పేర్లే ఉన్నాయి. ముందుగా వీటిని మార్చాలి. దేశానికి ఈ ముగ్గురే ముఖ్యం కాదు. స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారు. వారి పేర్లు ప్రతిబింబించేలా చూడాలి. అలాగే వక్రీకరించిన చరిత్రను సక్రమంగా మార్చుకోవాలి. ఔరంగాబాద్‌ను శంభాజీనగర్‌గా మార్చడంలో ఔచిత్యం ఉంది. దేశానికి అవసరమైన పేర్లు మార్చాలే తప్ప ఇలా మార్చడంలో ఉన్న లాభమేంటో కేంద్రం వివరించాలి. ఇకపోతే ఇటీవల ఢిల్లీలో ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరును మార్చారు. ఇది కొంతవరకు ఫర్వాలేదు. ప్రధాని నివాసం కర్తవ్య పథ్ అన్నది నేటివిటీకి తగ్గట్లుగా ఉంటుంది. వలసవాద మనస్తత్వం నుంచి మనం విముక్తి పొందాల్సిందే. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు. 'వలసవాద మనస్తత్వం' నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా మొఘల్స్ నుంచి బ్రిటిషర్ల వరకు మన ఉనికిని దెబ్బతీసేలా అనేక పథకాలు, పేర్లు పెట్టారు. చరిత్రను మార్చారు. వాటిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చరిత్రను మార్చకుండా మన తరానికి, భావి తరానికి భారత ఔన్నత్యాన్ని తెలియచేయలేము. తెలంగాణలో కూడా కొన్ని పేర్లు మార్చుకున్నాం. తెలంగాణకు అనుగుణంగా మార్చుకున్నాం. ఎనిమిది శతాబ్దాల ఇస్లామిక్ పాలన చిహ్నాలను, పేర్లను, చారిత్రక కట్టడాలను మార్చడం ద్వారా భారతదేశ ప్రాచీన సాంస్కృతిక గుర్తింపును పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్న తీరు స్వాగతించాల్సిందే. కుహనా లౌకిక వాదులు చరిత్రకు వక్రభాష్యాలు చెబుతున్నారు. చరిత్రను మసకబార్చే ప్రయత్నాలు సాగాయి. వలసవాద పాలకులను ఘనంగా కీర్తిస్తూ సాగరు. చరిత్ర అంతా వారిచుట్టే సాగేలా చేశారు. మొఘల్స్, బ్రిటిషర్లు తప్ప మన చరిత్ర అంటూ లేకుండా చేసారు. ఇదంతా ఓ పథకం ప్రకారం సాగింది. ఇలాంటి వారి చరిత్రను మార్చాలి. దేశ సంస్కృతిని దెబ్బతీసిన దుర్మార్గుల చరిత్రలను ముందు మార్చాలి. భారతదేశ అసలు చరిత్రను ఆవిష్కరించుకోవాలి. ఇకపోతే 2016లో ప్రధానమంత్రి అధికారిక నివాసం పేరును 'లోక్ కళ్యాణ్ మార్గ్'గా మార్చారు. అదేవిధంగా, రాజ్‌పథ్ పేరును 'కర్తవ్య పథ్'గా మార్చారు. తాజాగా రాష్ట్ర గవర్నర్ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్‌ల పేరును 'లోక్ భవన్'గా మార్చారు. అన్ని రాష్ట్రాల్లో పేర్లు మారి పోయాయి. ఇప్పుడు ప్రధాని





కార్యాలయానికి 'సేవాతీర్థ్' అని నామకరణం చేశారు. నగరాలు,వీధుల పేర్లు మార్చడంతో పాటు పాఠ్యపుస్తకాలలో చరిత్రను తిరగరాయాలి. శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా మన చిత్రకు ముందు ప్రాధాన్యం ఇవ్వాలి. మన చరిత్రను మకిలి చేసిన చరిత్ర పాఠ్యాలను తొలగించాలి. రాజ్‌భవన్ అంటే.. గవర్నర్ నివాసం అనుకుంటున్నారు కానీ, దాని వెనుక వలసవాద బానిసత్వం వుందని ఇప్పటి తరానికి అసలే తెలియదు. ఈ అర్థం ప్రజాస్వామ్యంలో ఎవరూ పాటించరు. కానీ, గవర్నర్‌లు గీత దాటి పోతున్నారు. రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. గవర్నర్ పేరు మీద ప్రభుత్వం నడిచినా, ఆయనకు ఎలాంటి అధికారాలు వుండవని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. కానీ గవర్నర్ల వ్యవస్థనే తొలగిస్తే అందరూ హర్షిస్తారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కంటిలో నలుసుగా, కేంద్రానికి తాబేదార్లుగా మారుతున్నారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరించే తీరే దీనికి తాజా ఉదాహరణ. వీరి రాజకీయాలన్నీ రాజ్‌భవన్ వేదికగానే నడుస్తున్నాయి. గవర్నర్ల వ్యవస్థను మారిస్తే మంచిది. దేశ రాజ్యాంగం, సమాఖ్య వ్యవస్థను, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘంతో సహా అన్ని రాజ్యాంగ వ్యవస్థలను మరింతగా బలోపేతం చేయాల్సి ఉంది. ఒకేదేశం ఒకే ప్రజ, ఒకే చట్టంతోనే ఇది సాధ్యం అవుతుంది. రాజ్‌భవన్ అయినా, లోక్‌భవన్ అయినా గవర్నర్ల పాత్రలో మార్పేమీ వుండదు. సేవాతీర్థం, లోక్ కళ్యాణ్ మార్గ్, కర్తవ్యపథ్, లోక్‌భవన్ వంటి పేర్లు నేటివిటీకి తగినట్లుగా ఉన్నా..ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు గోచరించదు. రైతుకి మద్దతు ధరలు కల్పించడం కార్మికుడికి భరోసా ఇవ్వడం యువతకు ఉద్యోగం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా గుర్తించి అందుకు అనగుణంగా తీసుకునే చర్యలు మాత్రం ప్రభావితం చూపుతాయి. ముందుగా మన భారత చరిత్రను ప్రముఖంగా ప్రజలకు తెలియచేయాలి. వలసవాద ప్రచారాలను తిప్పికొట్టాలి. మన దేశీయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. విదేశీ విద్యా ప్రభావాన్ని తగ్గించాలి. మన సంస్కృతానికి ప్రాధాన్యం ఇవ్వాలి. దేశంలో ప్రతి ఒక్కరూ తలెత్తుకుని తిరిగేలా చేయగలగాలి. కులమతాలు, ప్రాంతీయ భేదాలు, మతభేదాలు లేని సమగ్ర భారత్ నిర్మాణం కోసం కృషి జరగాలి. మతప్రాతిపదికన దేశాన్ని విభజించిన తరవాత కూడా ఇంకా మైనార్టీలు అంటూ దువ్వే ప్రయత్నాలు సరికాదు. హిందువులను అణచివేసిన దురగాతాల నుంచి బయటపడాలి. ప్రజలంతా సమానమన్న భావనను వ్యాప్తి చేయాలి. అందుకు అవసరమైన పాలనా సంస్కరణలు రావాలి. అప్పుడు ఎన్నిపేర్లు మార్చినా అభ్యంతరం ఉండదు. అయితే వలసవాదానికి ప్రతీకగా ఉన్న అనేక పేర్లను మార్చాల్సిందే. ఇందులో అభ్యంతరం కూడా ఉండరాదు. అది ప్రజలకు తక్షణ ఉపయోగమా కాదా అన్నదే ముఖ్యం. అందుకే చరిత్రతో సహా భారత్ ఆవిష్కరణ జరగాలి.

# ఓడిన అభ్యర్థుల ఆందోళన

## లక్షలు ఖర్చు చేసినా ఓట్లేయలేదని నిలదీత -తమ డబ్బులు వాపస్ ఇవ్వాలంటూ ఒత్తడి

**నల్లగొండ,డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. రెండోవిడత ఆదివారం జరుగబోతున్నాయి. తొలివిడతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్తులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ఈ ఎన్నికల కోసం బరిలోకి దిగిన అభ్యర్థులు ఎంతో ఖర్చు పెట్టారు. తమను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ఓటర్లను కోరారు. అంతేకాకుండా ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు భారీగా డబ్బులు ఖర్చుపెట్టారు. అయితే ఈనెల 11న మొదటి విడత ఎన్నికలు జరుగగా.. అదే రోజు ఫలితాలు వచ్చేశాయి. ఎన్నికల్లో గెలుస్తామనే ఆశతో.. పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టినప్పటికీ కొందరు అభ్యర్థులు మాత్రం ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు. దీంతో ఓటమిపాలైన అభ్యర్థులు కన్నీరు పెట్టుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. చివరకు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బులను తమకు తిరిగి ఇచ్చేయాలంటూ ప్రాధేయపడుతున్నారు. నల్లగొండ జిల్లాలో ఓ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల్లో ఓడిపోయాడు. దేవుడి ఫోటోతో ఇంటింటికీ తిరుగుతూ తన డబ్బులు ఇవ్వాలని కోరుతున్నాడు. జిల్లాలోని నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామంలో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికీ తిరుగుతూ.. ఎన్నికల్లో ఓడిపోయానని ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని గ్రామస్తులను కోరుతున్నాడు. అయితే ప్రజలు మాత్రం అతడికే ఓటు




వేసినట్లు చెబుతున్నారు. దీంతో ఓట్లు వేశామని చెబుతున్న ఓటర్లను దేవుడిపై ప్రమాణం చేయించుకుంటున్నాడు సదరు సర్పంచ్ అభ్యర్థి. అందరూ తనకే ఓట్లు వేస్తే ఎలా ఓడిపోయానంటూ ఓటర్లను నిలదీస్తూ కన్నీరు పెట్టుకుంటున్నాడు. ఈ ఎన్నికల కోసం రూ. 10 లక్షలకు పైగా ఖర్చు చేశానని బాధితుడు వాపోతున్నాడు. మరికొన్ని గ్రామాల్లో కూడా ఓడిపోయిన అభ్యర్థులు ఇలానే తమ డబ్బులు తమకు ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నట్లు తెలుస్తోంది. డబ్బులు ఇవ్వకపోతే చచ్చిపోతామంటూ ఓడిపోయిన అభ్యర్థులు బెదిరిస్తున్నట్లు సమాచారం. ఇలా మెదక్, వరంగల్ జిల్లాల్లో కూడా కొందరు అభ్యర్థులు రోడ్డున పడ్డారు. డబ్బులు తీసుకుని తమకు ఓటేయలేదని వాపోతున్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత పూర్తయ్యింది. రెండో విడతలో ప్రచారం పూర్తి కావడంతో నేడు ఓటింగ్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా రెండు, మూడో విడతల్లో కొన్ని పంచాయతీలు ఏకగ్రీవాలయ్యాయి. పోటీ ఉన్న చోట సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అంతులేని హామీలతో పాటు, సాయంత్రం మందు, విందులతో పాటు, మహిళలకు చీర, సారెలను అందజేస్తున్నారు. అంతేకాక ఓటుకు, రూ.2 వేలు ఇస్తామని హామీ ఇస్తుండటంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఇప్పటికే వరి కోతలు పూర్తికావటంతో అందరూ ఎన్నికలపై దృష్టి పెట్టారు. గ్రామాల్లో ఎన్నికల సంబురాలు కనిపిస్తున్నాయి. మరో పక్క పోటీలో ఉన్న గ్రామాల్లో కొందరు యువత విజయంపై బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఏకగ్రీవం అయిన పంచాయతీల్లో ఎన్నికల వాతావరణం కనిపించటం లేదు. దీంతో ఆయా గ్రామాల్లోని ఓటర్లలో నిరుత్సాహం కనిపిస్తోంది. మందు, విందు, డబ్బులు అందలేదని ఓటర్లలో ఆనందం కానరావడంలేదు. ఓడిన వారు ఏడిస్తే, గెలిచిన వారు ఇంటికి వచ్చి ఏడ్చిన మాదిరి తమ పరిస్థితి ఉందని ఏకగ్రీవాల్లో సర్పంచ్లుగా ఎన్నికైన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏకగ్రీవం చేస్తాం గ్రామాభివృద్ధికి కొంత మొత్తం ఇవ్వాలని పెద్ద మనుషులు సూచించటంతో తాము అనుకున్న ప్రకారం నగదు ఇచ్చామని, ఎన్నికయ్యాక ఓటర్లు నగదు, మందు, విందులు చేయాలని అంటుండటంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితి ఉందంటున్నారు.

# ట్రంప్ దూకుడుపై చట్టసభల్లో ఆందోళన

## భారత్‌పై 50శాతం సుంకాలపై ఆగ్రహం

**వాషింగ్టన్,డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)** : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడుకు బ్రేక్ వేసేందుకు చట్టసభ ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. ఇండియాపై అదనంగా 50 సుంకాలను విధిస్తూ ఇటీవల ట్రంప్ ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ఎత్తుగడను హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు చెందిన ముగ్గురు ప్రతినిధులు వ్యతిరేకించారు. ట్రంప్ నిర్ణయానికి వ్యతిరేకంగా వాళ్లు తీర్మానం చేశారు. ఇండియాపై అదనపు సుంకాన్ని విధించడం అక్రమం అని పేర్కొన్నారు. అమెరికా వర్కర్లు, వినియోగదారులు, ద్వైపాక్షిక సంబంధాలకు ఇది హానికరమైందని ఆ ముగ్గురు చట్టసభ ప్రతినిధులు ఆరోపించారు. డిబోరా రాస్, మార్క్ వీసే, రాజా కృష్ణమూర్తి ఈ తీర్మానం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తన అత్యవసర అధికారాలను వినియోగించి భారత్‌తో పాటు బ్రెజిల్ దేశాలపై విధించిన అదనపు సుంకాలను ఎత్తివేయాలని చట్టసభ ప్రతినిధులు తమ తీర్మానంలో కోరారు. భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారని, దాన్ని ఎత్తివేయాలని కోరుతూ చట్టసభప్రతినిధులు తమ తీర్మానంలో డిమాండ్ చేశారు.సాంస్కృతికపరంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత ముఖ్యమైన భాగస్వామి అని, అక్రమంగా టారీఫ్‌లు విధించడం అంటే నార్త్ టెక్సాస్ ప్రజలపై భారం మోపడమే అని కాంగ్రెస్ నేత మార్క్ వీసే అన్నారు. టారిఫ్‌ల వల్ల సరఫరా క్రమం దెబ్బతింటుందని,అమెరికా వర్కర్లకు హాని కలుగుతుందని, వినియోగదారుల ఖర్చులు పెరుగుతాయని ప్రతినిధి కృష్ణమూర్తి తెలిపారు.

# ఎపికి పెట్టుబడులపై వైసిపి ఫేక్ ప్రచారం

## ఎపి టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**విశాఖపట్నండిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్) )** : ఏపీకి వచ్చే పెట్టుబడులపై వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో ప్రో యాక్టివ్‌గా ఉందని వ్యాఖ్యానించారు. ఏపీ స్వర్ణాంధ్ర వైపు పయనిస్తోందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పల్లా శ్రీనివాసరావు. ఎకనామిక్ రీజన్ డెవలప్‌మెంట్ సమావేశంలో 2032 టార్గెటెను పెట్టుకున్నామని వివరించారు. 38 వేల స్క్వేర్ కిలోమీటర్లు అభివృద్ధి చేయాలని తాము అనుకుంటున్నామని తెలిపారు. కేంద్ర సహకారంతో తాము ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు పల్లా శ్రీనివాసరావు. స్టీల్ ప్లాంట్‌పై పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్‌లో జరుగుతున్న ఘటనలపై విచారణ జరుగుతోందని తెలిపారు. కొంతమంది వారి మనుగడ కోసం ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారేమోనని అనుమానంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలపై విచారణ చేయాలని కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులను కోరారని అన్నారు. కార్మికుల పక్షానా యాజమాన్యం బాధ్యతగా ఉండి స్టీల్ ప్లాంట్‌ని ముందుకు తీసుకువెళ్లాలని పల్లా శ్రీనివాసరావు కోరారు.

# వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్

## విశాఖపట్టణం అభివృద్ధిక పెద్దపీట -9 జిల్లాలతో కలిపి ఎకనమిక్ జోన్ ఏర్పాటు

## మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వెల్లడి

**విశాఖపట్టణండిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
విశాఖపట్నం అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకమైన అభిమానం ఉందని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు. అలాగే వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఈ ఫెస్టివల్ ద్వారా పర్యాటక రంగానికి ఊపునివ్వడంతో పాటు, విశాఖను అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఉత్తరాంధ్రను ఆర్థికంగా బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ జిల్లా వరకు విస్తరించిన తొమ్మిది జిల్లాలను కలుపుకుని విశాఖ ఎకనామిక్ రీజియన్‌'ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. ఈ ఎకనామిక్ రీజియన్ ద్వారా పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు చెప్పారు. నిన్న విశాఖ పర్యటనకు వచ్చిన సీఎం




చంద్రబాబు ఏరియల్ సర్వే నిర్వహించి, అభివృద్ధి అవకాశాలపై సమీక్ష చేశారని మంత్రి పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమైన మంత్రులతో కలిసి ప్రత్యేక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తొమ్మిది జిల్లాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, దశలవారీగా అమలు చేయనున్నట్లు మంత్రి డోల బాల వీరంజనేయ స్వామి స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన అజెండా అని ఆయన పేర్కొన్నారు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి.

---------

# చంద్రబాబు తదితరులకు భారీ ఊరట

## ఫైబర్ నెట్ కేసు కొట్టివేసిన ఎసిబి కోర్టు


**అమరావతి,డిసెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)** వైసీపీ అధికారంలో ఉండగా ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై నమోదు చేసిన సీఐడీ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఆయనతోపాటు మిగిలిన వారందరికి క్లీన్‌చిట్ ఇచ్చింది. 2014-19 నడుమ ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో నిబంధనలను ఉల్లంఘించి వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు టెండర్లను కట్టబెట్టారని, దానివల్ల కార్పొరేషన్‌కు రూ.114 కోట్ల వరకు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ఫైబనెట్ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి హరికృష్ణ, ఎండీ కె.సాంబశివరావు, టెర్రాసాఫ్ట్ డైరెక్టర్ తుమ్మల గోపాలకృష్ణ, చంద్రబాబు (ఏ-25), ముంబై, ఢిల్లీకి చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వాటి ఉన్నతాధికారులను నిందితుల జాబితాలో చేర్చారు. మొత్తం 99 మందిని సాక్షులుగా పేర్కొన్నారు. కేసులో దర్యాప్తు పూర్తయినట్లు కొద్దిరోజుల క్రితం సీఐడీ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టుకు నివేదిక ఇచ్చారు. అయితే ఖజానాకు ఎలాంటి నష్టమూ వాటిల్లలేదని.. కేసును ఉపసంహరించుకుంటున్నట్లు అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి గత నెల 24న కోర్టులో అఫిడవిట్ దాఖలుచేశారు. ఇందుకు అభ్యంతరం లేదని ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ కూడా అఫిడవిట్ ఇచ్చారు. కోర్టు తీర్పు వెలువడుతుందనే సమయానికి ఆ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైసీపీ నేత గౌతంరెడ్డి రంగప్రవేశం చేశారు. తీర్పు ఇచ్చే ముందు తన వాదనలను వినాలని ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనికి విచారణార్హత లేదంటూ న్యాయాధికారి పి.భాస్కరరావు పిటిషన్‌ను గురువారం కొట్టివేశారు. ఆ క్రమంలోనే ÷బైర్ నెట్ కేసును కూడా కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. రాజకీయ కుట్రతోనే.. ఫైబనెట్ కేసులో చంద్రబాబుపై దర్యాప్తు చేపట్టిన సీఐడి అభియోగాలను నిరూపించలేక పోయింది. అక్రమాలు జరిగలేదని స్పష్టం చేసింది. ఆయనపై అవినీతి ముద్ర వేసి గత ఎన్నికల్లో లబ్ది పొందాలన్న రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని తేలిపోయింది. దీంతో సాక్ష్యాధారాలు లేక కేసును కొట్టివేసింది.

# చిరు సినిమాలో వెంకీ మామ.. బర్త్‌డే రోజున స్టైలిష్ లుక్ విడుదల

ఇవాళ విక్టరీ వెంకటేశ్ పుట్టినరోజు అభిమానులకు అదిరిపోయే కానుక లభించింది. మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం నుంచి వెంకటేశ్ లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు.

విడుదల చేసిన పోస్టర్‌లో వెంకటేశ్ చాలా స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. హెలికాప్టర్ నుంచి దిగి, గన్‌మన్ల పహారా మధ్య నడిచివస్తున్న ఆయన లుక్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమాలో వెంకీ పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని, అదే సమయంలో ఆయన మార్క్ కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించడం ఖాయమని ఈ పోస్టర్ హింట్ ఇస్తోంది.

ఈ చిత్రంలో చిరంజీవి, వెంకటేశ్ మధ్య వచ్చే సన్నివేశాలు, వారిద్దరిపై చిత్రీకరించే పాట సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని తెలుస్తోంది. చిరంజీవి సరసన నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, వీటీవీ గణేశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్ వంటి నటులు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల, విష్ణు? ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే




# బాలయ్య కెరీర్‌లోనే ఆల్ టైమ్ రికార్డ్..

## 'అఖండ 2' ఫస్ట్ డే కలెక్షన్స్‌ను అధికారికంగా ప్రకటించిన మేకర్స్

నటసింహం నందమూరి బాలయ్య మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ 2' చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. భారీ అంచనాల నడుమ నిన్న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా, తొలిరోజే రూ. 59.5 కోట్లు గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది.

ఈ భారీ వసూళ్లతో తన కెరీర్‌లోనే అత్యధిక ఫస్ట్ డే కలెక్షన్స్ సాధించిన చిత్రంగా 'అఖండ 2' నిలిచింది. ప్రీమియర్ షోలతో కలిపి ఈ మొత్తం వసూలైనట్లు చిత్ర నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ అధికారికంగా ప్రకటించింది. 2021లో విడుదలై సంచలనం సృష్టించిన 'అఖండ' చిత్రానికి సీక్వెల్‌గా ఈ సినిమా తెరకెక్కింది. బాలయ్య నటనకు, బోయపాటి టేకింగ్‌కు మంచి స్పందన ఫ్యాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో బాలయ్య పవర్‌ఫుల్ నటన, బోయపాటి శ్రీను టేకింగ్‌కు అభిమానుల నుంచి అదుతేమైన స్పందన వస్తోంది. వీరిద్దరి కలయికలో వచ్చిన సినిమా కావడంతో విడుదల ముందు నుంచే దీనిపై భారీ అంచనాలు నెలకొనడం, అవి ఇప్పుడు నిజం కావడం విశేషం.




# వచ్చేసింది 'ఉస్తాద్..' ఫస్ట్ సింగిల్.

## .. 'దేఖ్ లేంగే సాలా' అంటున్న పవన్ కల్యాణ్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, మాస్ డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తొలి పాట విడుదలైంది. 'దేఖ్ లేంగే సాలా' అంటూ సాగే ఈ పవర్‌ఫుల్ పాట లిరికల్ వీడియోను చిత్రబృందం శనివారం సాయంత్రం విడుదల చేసింది. ఈ పాట విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది.రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ స్వరపరిచిన ఈ పాటకు ప్రముఖ గేయరచయిత భాస్కరభట్ల సాహిత్యం అందించారు. బాలీవుడ్ గాయకుడు విశాల్ దద్లానీ, హరిప్రియ తమ గాత్రంతో పాటకు ప్రాణం పోశారు. శ్రోతల్లో ఆత్మవిశ్వాసం, స్ఫూర్తి నింపేలా ఈ పాటను తీర్చిదిద్దారు. ప్రస్తుతం ఈ పాట యూట్యూబ్‌లో మంచి వ్యూస్‌తో దూసుకుపోతోంది.

ఈ పాట విడుదలకు ముందు చిత్రబృందం ఒక వినూత్న ప్రచారానికి తెరలేపింది. తెలుగు సినిమాలో తొలిసారిగా లక్ష మంది అభిమానులతో పాట లిరిక్ షీట్‌ను విడుదల చేయించింది. ఇందుకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వెబ్‌సైట్‌లో అభిమానులు పాల్గొని, ఈ లిరిక్ షీట్‌ను ఆవిష్కరించారు. అనుకున్న సమయం కంటే వేగంగా లక్ష ఎంట్రీలు రావడంతో మేకర్స్ సంతోషం వ్యక్తం చేశారు.మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో పవన్ కల్యాణ్ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. అయనాంకా బోస్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఉజ్వల్ కులకర్ణి? ఎడిటింగ్ బాధ్యతలు చూస్తున్నారు. రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.



# ఓటీటీలోకి రాజు వెడ్స్ రాంబాయి..




తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఇల్లెందులో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన చిత్రం రాజు వెడ్స్ రాంబాయి. కొత్త డైరెక్టర్ సాయిలు కంపాటి తెరకెక్కించిన ఈ ప్రేమ కథా చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్విని రావు హీరో, హీరోయిన్లుగా నటించారు. వీరిద్దరికీ ఇదే మొదటి సినిమా కావడం గమనార్హం. అయినా తమ అద్భుత నటనతో ఆడియెన్స్ తో కన్నీళ్లు పెట్టించారు. ఇక సిద్దు జొన్నలగడ్డ సోదరుడు చైతన్య జొన్నలగడ్డ విలన్ పాత్రలో బాగా భయపెట్టాడు. ఈ సినిమాలో అతని నటనే హైలెట్ అని చెప్పుకోవచ్చు. నవంబర్ 21న విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమా మొదటి షో నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి కలెక్షన్లు రాబట్టింది చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ రూరల్ లవ్ స్టోరీ రూ.17 కోట్ల కు పైగా కలెక్షన్లు రాబట్టింది. థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన ఈ సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే వీరి నిరీక్షణకు తెరపడనుంది. రాజు వెడ్స్ రాంబాయి సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 19 నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియాలో రాజు వెడ్స్ రాంబాయి ఓటీటీ స్ట్రీమింగ్ పోస్టులు దర్శనమిస్తున్నాయి.



# ప్రియాంక కిల్లర్ ఫోజులు

ప్రియాంక మోహనన్ పరిచయం అవసరం లేదు. తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో నటిగా కొనసాగుతోంది ఈ ప్రతిభావని. కన్నడ సినిమా ఒంధ్ కథే హెళ్ల2019)తో సినీరంగంలోకి అడుగు పెట్టింది. తెలుగులో నాని గ్యాంగ్ లీడర్‌చిత్రం అదే ఏడాది విడుదలైంది. నేచురల్ స్టార్ సరసన ప్రియాంక నటనకు మంచి పేరొచ్చింది. ఆ తర్వాత ఈ యంగ్ ట్యాలెంటెడ్ బ్యూటీ సినీప్రయాణం అభిమానులకు సుపరిచితమే. దక్షిణాది మూడు ప్రధాన భాషల్లో అగ్ర హీరోల సరసన ఈ బ్యూటీ నటిస్తోంది. తమిళనాట శివ కార్తికేయన్ సరసన డాక్టర్, డాన్ లాంటి భారీ సినిమాల్లో నటించింది. సూర్య హీరోగా పాండిరాజ్ దర్శకత్వంలోని భారీ చిత్రంలోను అవకాశం అందుకుంది. ఇటీవల పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన ఓజీలోను నటించింది. ఈ గ్యాంగ్ స్టర్ డ్రామాలో కన్మణి అనే పాత్రలో ప్రియాంక నటనకు మంచి గుర్తింపు దక్కింది. ప్రియాంక లుక్ వైజ్ పూర్తిగా ట్రెడిషనల్. అసాధారణమైన ఎక్స్ పోజింగ్, గ్లామర్ ఎలివేషన్ కోసం అంతగా తపించదు ఈ బ్యూటీ. అనవసరమైన ఎలివేషన్ల కంటే నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ప్రయత్నిస్తుంది. ఇతర కథనాయికలలో లేని ఈ స్పెషల్ క్వాలిటీ ఇలాంటి రఫ్ కాంపిటీషన్ లోను అవకాశాలు కల్పిస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇటీవల ప్రియాంక మోహనన్ సోషల్ మీడియాల్లోను స్పీడ్ గా ఉంది. తాజాగా ఈ బ్యూటీ తనలోని గ్లామర్ సైడ్ ని పరిచయం చేయాలని భావించినా, దానిని కూడా హద్దుమీర కుండా డీసెంట్ గా ప్రెజెంట్ చేసిన తీరు ఆకట్టుకుంది. బాటమ్‌లో పసుపు రంగు లాంగ్ ఫ్రాక్ ధరించిన ప్రియాంక దానికి కాంబినేషన్ గా మెడలో బంగారు ఆభరణాన్ని ఎంపిక చేసుకుంది. టాప్ లో కేవలం బ్లాక్ ఇన్నర్ ని ధరించి ఆపై బ్లాక్ కలర్ సూట్ ని ధరించి ఫోజులిచ్చింది. ప్రియాంక స్టైలింగ్, ఫ్యాషన్ ఎంపిక నిజంగా ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇది వెరీ రేర్ కాంబినేషన్ అంటూ ఫ్యాషన్ ప్రియులు కితాబిచ్చేస్తున్నారు. ఈ ఫోటోషూట్ లో ప్రత్యేకించి ప్రియాంక స్ట్రైకింగ్ ఎక్స్ ప్రెషన్స్ హృదయాలను గెలుచుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది.

